

దర్శించండి - తరించండి
స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం
కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.
సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...
శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి
శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్
A/c No. 30178925930, IFSC No. SBIN0010105
మరిన్ని వివరాలకు : 08573-281112, 281747



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

విజయవాడ, హైదరాబాద్ నుండి ప్రచురణ




వరుణ్ గ్రూప్ డైమండ్ జూబ్లీ ఉత్సవాలకు హాజరైన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దంపతులు

-విజయవాడ,సెప్టెంబరు 22 (వార్తాప్రభ) :


| విజయవాడ | సంపుటి : 24 | సంచిక : 182 | ది. 23-9-2025 | మంగళవారం | పేజీలు : 8 | వెల : రూ.1/- |
|---|---|---|---|---|---|---|
| VIJAYAWADA | Vol.No : 24 | Issue No : 182 | Date : 23-9-2025 | Tuesday | Pages : 8 | Rs.1/- |



## ఓటుకు నోటు కేసు.. సుప్రీంలో వాదనలు పూర్తి.. తీర్పు రిజర్వ్



**హైదరాబాద్/న్యూఢిల్లీ,సెప్టెంబరు 22 (వార్తాప్రభ) :** ఓటుకు నోటు కేసులో కీలక మలుపు చోటు చేసుకుంది. ఈకేసుకు సంబంధించి సుప్రీంలో వాదనలు జరుగగా తీర్పును న్యాయస్థానం రిజర్వ్ చేసింది. ఓటుకు నోటు వ్యవహారంలో జెరూసలెం మత్తయ్యపై నమోదైన ఎఫ్ఐఆర్‌ను హైకోర్టు కొట్టివేయడంపై సుప్రీం ధర్మాసనంలో రాష్ట్ర ప్రభుత్వం సవాల్ చేసింది. దీనిపై సోమవారం వాదనలు జరుగగా, తీర్పును సుప్రీం రిజర్వ్ చేసింది. ఛార్జిషీట్‌లో, ఎఫ్ఐఆర్‌లో ఏ4గా ఉన్న నిందితుడిపై ఎలాంటి చర్యలు వద్దని హైకోర్టు ఆదేశాలు ఇచ్చిందని రాష్ట్ర ప్రభుత్వ న్యాయవాది మేనకా గురుస్వామి కోర్టుకు తెలిపారు. హైకోర్టే ట్రయల్ నిర్వహించి తీర్పు ఇచ్చేసిందని ప్రభుత్వం పేర్కొంది. కేసు ప్రాథమిక దశలోనే నిందితుడిపై నమోదైన ఎఫ్ఐఆర్‌ని కొట్టివేసిందని ప్రభుత్వం తరపు న్యాయవాది వాదించారు. మొత్తం కేసులో కీలక నిందితుడిగా ఉన్న వ్యక్తిపై ఎఫ్ఐఆర్ కొట్టివేయడం దర్యాప్తుపై ప్రభావం చూపుతోంది కాబట్టి, దర్యాప్తు కొనసాగించేందుకు అవకాశం ఇవ్వాలని కోర్టును సర్కార్ కోరింది. అయితే ఈ కేసులో హైకోర్టు అన్ని అంశాలను పరిశీలించిన తర్వాతే ఆదేశాలు ఇచ్చిందని మత్తయ్య తరపు న్యాయవాది వాదనలు వినిపించారు.ఇరువురి వాదనలు విన్న ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనం తీర్పును వాయిదా వేసింది. విచారణ సందర్భంగా సీజేఐ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ కేసులో సీఎం ఉన్నా నిందితుడిపై నమోదైన ఎఫ్ఐఆర్ కొట్టివేయడాన్ని సవాలు చేస్తూ తెలంగాణ ప్రభుత్వం ఇక్కడికి రావడాన్ని అభినందించాలని ఉందని సీజేఐ వ్యాఖ్యానించారు. దీనిపై స్పందించిన రాష్ట్ర ప్రభుత్వ న్యాయవాది మేనకా గురుస్వామి 'అది రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్న నిబద్ధత' అని పేర్కొన్నారు.

## సూపర్ జీఎస్టీతో ప్రజలకు ఎంతో మేలు

- భవిష్యత్ తరాలను అభివృద్ధి వైపు అడుగులు వేయించే సంస్కరణలివి
- సంస్కరణలతో ఆదా అయ్యే సొమ్ముతో అభివృద్ధి చెందాలి
- తగ్గిన ధరలతో ఆనందంగా దసరా-దీపావళి పండుగలు
- జీఎస్టీ సంస్కరణల లాభాలను వివరిస్తూ ఇంటింటి ప్రచారం
- దసరా నుంచి దీపావళి వరకు పెద్ద ఎత్తున ప్రచార కార్యక్రమాలు
- 65 వేలకు పైగా కార్యక్రమాల నిర్వహణకు ప్రణాళికలు
- జీఎస్టీ సంస్కరణల ప్రచారంపై సభలో సీఎం చంద్రబాబు ప్రకటన



**అమరావతి,సెప్టెంబరు 22 (వార్తాప్రభ) :** సూపర్ జీఎస్టీతో ప్రజలకు పెద్ద ఎత్తున మేలు జరుగుతుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చెప్పారు. సూపర్ సిక్స్ పథకాలతో ప్రజలకు ఎలా మేలు జరిగిందో... సంస్కరణలతో కేంద్ర ప్రభుత్వం జీఎస్టీని సూపర్ జీఎస్టీగా మార్చిందని.. దీని ద్వారా కూడా ప్రజలకు పెద్ద ఎత్తున లాభం జరుగుతుందని సీఎం వివరించారు. సుమారు రూ.8,000 కోట్లు రాష్ట్ర ప్రజలకు ఆదా అవుతుందని చెప్పారు. సోమవారం జరిగిన మూడో రోజు అసెంబ్లీ సమావేశాల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జీఎస్టీ సంస్కరణలపై రాష్ట్ర ప్రభుత్వం చేపట్టబోయే ప్రచార కార్యక్రమాలపై శాసనసభలో ప్రకటన చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ "జీఎస్టీ 2.0 ఫలాలు రాష్ట్ర ప్రజలందరికీ అందేలా మంత్రులతో కమిటీ ఏర్పాటు చేశాం. పేదలు, మధ్యతరగతి ప్రజల జీవితాలను మార్చటమే లక్ష్యంగా జీఎస్టీ సంస్కరణలు తెచ్చారు. 2047 నాటికల్లా రాష్ట్ర ప్రభుత్వం పెట్టుకున్న లక్ష్యాల సాధనకు జీఎస్టీ సంస్కరణలు, సూపర్ సిక్స్ , పీ4 కార్యక్రమాలు శక్తివంతంగా పని చేస్తాయి. నిత్యావసర వస్తువుల్లో 99 శాతం వస్తువులపై సున్నా శాతం పన్ను ఉంది. చిన్న చిన్న వ్యాపారాలకు లబ్ధి కలుగుతుంది. ఎంఎస్ఎంఈలకు పెద్ద ఎత్తున జీఎస్టీ సంస్కరణల వల్ల ప్రయోజనం కలుగుతుంది. స్వదేశీ, మేక్ ఇన్ ఇండియా నినాదాలకు ప్రత్యక్షంగా నెక్స్ జెన్ జీఎస్టీ సంస్కరణలు పెద్ద ఎత్తున తోడ్పడతాయి. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ కు పెద్ద ఎత్తున సహకారం లభిస్తుంది. గ్లోబల్ బ్రాండ్లుగా భారతీయ ఉత్పత్తులు పోటీ పడేందుకు పెద్ద ఎత్తున ఆస్కారం కలుగుతుంది. భారతీయ ఉత్పత్తులు కొనుగోలు చేస్తే దేశాభివృద్ధిలో నేరుగా భాగస్వాములైనట్టే. మేడ్ ఇన్ ఇండియా ఉత్పత్తులను కొనుగోలు చేయాలి. దసరా నుంచి దీపావళి వరకూ జీఎస్టీ 2.0 సంస్కరణలపై ప్రతి ఇంటికీ తెలిసేలా ప్రచారం నిర్వహిస్తాం. 65 వేలకు పైగా సమావేశాలు, అవగాహనా కార్యక్రమాలు చేపట్టాలని నిర్ణయించాం." అని చంద్రబాబు వివరించారు.

**పొదుపు ఓవైపు... అభివృద్ధి మరోవైపు..** "సంస్కరణలతో అభివృద్ధి, సంపద సృష్టి జరిగే అవకాశం ఉంటుంది. నిత్యావసర సరకులు, గృహోపకరణాలు, ఔషధాలు, విద్య, స్టేషనరీ ఉత్పత్తులు, వస్త్రాలు, క్రీడా వస్తువులు, మహిళలు, చిన్నారులు, రవాణా, హోటళ్లు ఇలా వేర్వేరు రంగాల్లో పన్నులు తగ్గుతాయి. వ్యవసాయ ఉపకరణాల ధరలు కూడా గణనీయంగా తగ్గుతాయి. గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా కూడా ప్రచారం నిర్వహించాలని నిర్ణయించాం. 10 వేల రైతు సేవా కేంద్రాల్లో విస్తృతంగా ప్రచారం చేస్తాం. రాష్ట్రంలో ప్రతీ పౌరుడికీ వివరాలు తెలిసేలా అన్ని టచ్ పాయింట్లు ఏర్పాటు చేస్తాం. విద్యా సంస్థలు, కళాశాలల్లో వ్యాస రచనా పోటీలు నిర్వహిస్తాం. సోమవారం నుంచి అక్టోబరు 19వ తేదీ వరకు 26 జిల్లాల్లో జీఎస్టీ సంస్కరణలపై ప్రచారం చేస్తాం. అన్ని జిల్లా కేంద్రాల్లో ప్రత్యేకంగా కార్యక్రమాలు చేపడతాం. ప్రజాప్రతినిధులు, అధికారులు, విద్యార్థులు ఇలా వేర్వేరు రకాలుగా విస్తృత ప్రచారం చేయాలని నిర్ణయించాం. ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాల్లో ప్రచారం, హోర్డింగులు, మాస్ అవుట్ రీచ్ ఇంటర్వ్యూలు, సోషల్ మీడియా ద్వారా సెల్ఫీ కంటెస్ట్ వంటి వినూత్న కార్యక్రమాల ద్వారా విస్తృత ప్రచారం చేపడతాం.

## భూ సేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలి

### - ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



**హైదరాబాద్,సెప్టెంబరు 22 (వార్తాప్రభ) :** తెలంగాణలో జాతీయ రహదారుల నిర్మాణానికి సంబంధించి భూ సేకరణ, పరిహారం చెల్లింపు ప్రక్రియను వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. భూ సేకరణ విషయంలో మానవీయ కోణంలో వ్యవహరించాలని, అదే సమయంలో రహదారుల నిర్మాణంతో కలిగే లాభాలను రైతులకు వివరించి ప్రక్రియను వేగంగా పూర్తి చేయాలని సంబంధిత జిల్లాల కలెక్టర్లను ఆదేశించారు. రాష్ట్రంలో జాతీయ రహదారుల నిర్మాణం, అనుమతుల జారీ, నూతన ప్రతిపాదనలకు ఆమోదం తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించిన ముఖ్యమంత్రి జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ, జాతీయ రహదారుల విభాగం, జాతీయ రహదారులు, రోడ్డు రవాణా మంత్రిత్వ శాఖ, రహదారులు, భవనాల శాఖ , అటవీ శాఖ అధికారులతో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. జాతీయ రహదారులకు నెంబర్ల కేటాయింపు, సూత్రప్రాయ అంగీకారం తెలుపుతున్నా, తర్వాత ప్రక్రియలో జరుగుతున్న జాప్యంపై ముఖ్యమంత్రి ఆరా తీశారు. చిన్న చిన్న కారణాలతో పలు రహదారుల పనుల్లో జాప్యం జరగొద్దని, అలాంటి సమస్యలను పరిష్కరించాలని సూచించారు. భూ సేకరణను పూర్తి చేయడమే కాకుండా పరిహారం తక్షణమే అందేలా చూడాలని చెప్పారు. రీజినల్ రింగు రోడ్డు ఉత్తర భాగం నిర్మాణానికి సంబంధించి కేంద్రం లేవనెత్తిన ప్రతి సందేహాలను నివృత్తి చేస్తున్నప్పటికీ కొత్త సమస్యలను ఎందుకు లేవనెత్తుతున్నారని ఎన్‌హెచ్ఏఐ అధికారులను ముఖ్యమంత్రి ప్రశ్నించారు. సందేహాలన్నింటిని ఒకేసారి పంపాలని కోరినప్పుడు, ఎటువంటి సందేహాలు లేవని, ఏవైనా ఉంటే వెంటనే పంపుతామని ఎన్‌హెచ్ఏఐ అధికారులు తెలిపారు. "ఆర్ఆర్ఆర్ దక్షిణ, ఉత్తర భాగాలు రెండు వేర్వేరు ప్రాజెక్టులుగా చూడొద్దు. సౌత్‌కు కూడా నార్త్‌కు ఇచ్చిన నెంబర్‌ను కొనసాగించాలి. వెంటనే అనుమతులు మంజూరు చేసి ఏకకాలంలో రెండింటి పనులు ప్రారంభమయ్యేందుకు ఎన్‌హెచ్ఏఐ సహకరించాలి. ఆర్ఆర్ఆర్ సౌత్ అలైన్‌మెంట్‌కు వెంటనే ఆమోదముద్ర వేయాలి. భారత్ ఫ్యూచర్ సిటీ – అమరావతి – మచిలీపట్నం 12 వరుసల గ్రీన్‌ఫీల్డ్ హైవేకు వెంటనే అనుమతులు ఇవ్వాలి. భారత్ ఫ్యూచర్ సిటీలో తాము డ్రైపోర్ట్, లాజిస్టిక్ పార్క్, ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు చేస్తాం. ఈ గ్రీన్‌ఫీల్డ్ హైవేతో రెండు రాష్ట్రాల రాజధానుల మధ్య అనుసంధానం ఏర్పడడంతో సరకు రవాణా, ప్రయాణికులకు ఎంతగానో సౌకర్యవంతంగా ఉంటుంది. హైదరాబాద్ – విజయవాడల మధ్య 70 కి.మీ దూరం తగ్గడంతో పాటు సరుకు రవాణాతో దేశంలో మరే జాతీయ రహదారిపై లేనంత రద్దీ, ఆదాయం ఈ గ్రీన్‌ఫీల్డ్ హైవేతో ఏర్పడుతుంది. ఈ రహదారికి సమాంతరంగా తాము రైలు మార్గం అడుగుతున్నాం, బెంగళూర్ – శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ –అమరావతి మధ్య రైలు మార్గం అవసరం. వందేభారత్ సహా ఇతర రైళ్ల రాకపోకలకు ఇది అనువుగా ఉండటమే కాకుండా లాభసాటిగా ఉంటుంది. హైదరాబాద్ – శ్రీశైలం మార్గంలో రావిర్యాల – మన్ననూర్‌కు సంబంధించి ఎలివేటెడ్ కారిడార్‌కు వెంటనే అనుమతులు ఇవ్వాలి. శ్రీశైలం దేవస్థానం, శ్రీశైలం రిజర్వాయర్, టైగర్ ఫారెస్ట్ నేపథ్యంలో హైదరాబాద్ నుంచి నిత్యం పెద్ద సంఖ్యలో భక్తులు రాకపోకలు సాగిస్తారు" అని వివరించారు. హైదరాబాద్ – మన్నెగూడ రహదారిలో మర్రి చెట్ల తొలగింపునకు సంబంధించి ఎన్జీటీలో ఉన్న కేసు పరిష్కారానికి సత్వరమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి చర్యలు తీసుకోవాలి. హైదరాబాద్–మంచిర్యాల – నాగ్‌పూర్ నూతన రహదారికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే సమర్పించిన ప్రతిపాదనలను ఎన్‌హెచ్ఏఐ అంగీకరించాలి. మంచిర్యాల – వరంగల్ – ఖమ్మం – విజయవాడ జాతీయ రహదారి (ఎన్ హెచ్–163G), ఆర్మూర్ – జగిత్యాల – మంచిర్యాల (ఎన్ హెచ్–63), జగిత్యాల – కరీంనగర్ (ఎన్ హెచ్–563), మహబూబ్‌నగర్ – మరికల్ – దియోసుగూర్ (ఎన్ హెచ్–167) రహదారులకు సంబంధించి భూ సేకరణ, పరిహారం పంపిణీలో జాప్యంపై ఆయా జిల్లాల కలెక్టర్లను వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ముఖ్యమంత్రి ప్రశ్నించారు. అన్ని జిల్లాల్లో ఉన్న కేసులన్నింటిపై నివేదిక రూపొందించి వారంలోపు అడ్వకేట్ జనరల్‌తో చర్చించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని ఆదేశించారు. ఈ విషయంలో ఏమాత్రం జాప్యాన్ని సహించమని సీఎం కలెక్టర్లను హెచ్చరించారు. భూసేకరణ, పరిహారం పంపిణీని అక్టోబరు నెలాఖరుకు కచ్చితంగా పూర్తి చేయాల్సిందేనని కలెక్టర్లను ఆదేశించారు.

## హైదరాబాద్‌లో భారీ వర్షం.. పలు చోట్ల ట్రాఫిక్ జామ్



**హైదరాబాద్,సెప్టెంబరు 22 (వార్తాప్రభ) :** అల్పపీడనం ప్రభావం తో హైదరాబాద్‌లో పలుచోట్ల భారీ వర్షం కురిసింది. బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, అమీర్‌పేట, ఖైరతాబాద్, ఎల్బీనగర్, పెద్దఅంబర్‌పేట తదితర ప్రాంతాల్లో కురిసిన వర్షానికి రహదారులపై నీరు నిలిచింది. ఖైరతాబాద్–రాజ్‌భవన్ రోడ్డులో మోకాలి లోతు నీరు నిలిచి పోవడంతో వాహనాల రాకపోకలకు అంత రాయం ఏర్పడింది. అమీర్‌పేట, పంజాగుట్ట, ఖైరతాబాద్ ప్రాంతాల్లో ట్రాఫిక్ జామ్ అయింది. వరద నీరు నిలిచిన ప్రాంతాల్లో హైడ్రా, జీహెచ్ఎంసీ సిబ్బంది సహాయక చర్యలు చేపట్టారు.

**పలు జిల్లాలకు ఎల్లో హెచ్చరిక..** ఉత్తర ఈశాన్య బంగాళాఖాతంలో కొనసాగుతున్న ఉపరితల ఆవర్తన ప్రభావంతో ఇవాళ ఉదయం అదే ప్రాంతంలో అల్పపీడనం ఏర్పడినట్లు హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. రాగల 24 గంటల్లో ఈ అల్పపీడనం పశ్చిమ వాయువ్య దిశలో కదిలి వాయువ్య బంగాళాఖాతం ప్రాంతానికి చేరుకునే అవకాశం ఉందని వెల్లడించింది.

**మహారాజశ్రీ విజయవాడ ఒకటవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో ఓ.ఎస్. నెంబర్. 1012/2023**

బిట్వీన్ :-
ఐసిఐసి బ్యాంక్ లిమిటెడ్, విజయవాడ, రిప్రజెంటెడ్ బై జిపిఏ హోల్డర్, విజయవాడ.
... వాది

మరియు

పైలా పద్మ, W/o. రమేష్ కుమార్, నివాసం : డోర్ నెం. 3-121, పిఎస్ఆర్ గ్రీన్ సిటీ దగ్గర, కాళ్ళ మండలం, పెదమిరం, వెస్ట్ గోదావరి డిస్ట్రిక్ట్ - 534204
... ప్రతివాది


పై నెంబరు దావా నందు పైన తెలిపిన ప్రతివాదికి దావా సమన్లు అందజేయు నిమిత్తం ది. 05-11-2025వ తేదీకి వాయిదా వేసినారు. కావున పైన తెలిపిన ప్రతివాది వాయిదా రోజు ఉదయం గం. 10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, అడ్వకేట్ ద్వారా గాని హాజరు అయి వారికి గల ఆక్షేపణలు తెలుపుకొనవలయును. లేని యడల వారి పరోక్షమందు సదరు పై దావా తీర్మానము కాబడునని ఇందు మూలముగా తెలియచేయటమైనది.

**వాయిదా తేది : 05-11-2025**
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారము)

ఇట్లు
**కునుకు రాజశేఖర్**
వాది తరుపు అడ్వకేట్
గాంధీనగర్,
విజయవాడ-520003
20-09-2025

## వరుణ్ గ్రూప్ విజయవంతమైన ప్రయాణానికి వజ్రోత్సవం

### -బజాజ్ గ్రూప్ చైర్మన్ ప్రభు కిషోర్ వెల్లడి.




**విజయవాడ,సెప్టెంబరు 22 (వార్తాప్రభ) :** వరుణ్ గ్రూప్ తన అద్భుతమైన 75 ఏళ్ల విశిష్టమైన ప్రయాణాన్ని వజ్రోత్సవాన్ని వైభవంగా జరుపుకుంటుందని బజాజ్ కు చైర్మన్ ప్రభు కిషోర్ వెల్లడించారు. సోమవారం వారు "నోవాటెల్" లో జరిగిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ 1950లో దివంగత కేశవరావు చౌదరి దీర్ఘ దృష్టితో విజయవాడలో పద్మజా కమర్షియల్ కార్పొరేషన్ (పిసిసి) ను స్థాపించారన్నారు. అప్పట్లో జెటర్ ట్రాక్టర్లు మరియు రాయల్ ఎన్ఫీల్డ్ మోటార్ సైకిల్ వ్యాపారముతో చిన్నగా మొదలైన పిసిసి నేడు వరుణ్ గ్రూపుగా విస్తరించిందన్నారు. 1975లో తన తండ్రికి సహాయం చేసేందుకు వ్యాపారంలో చేరిన తాను 2025 నాటికి వరుణ్ గ్రూపును తన కుమారుడు వరుణ్ దేవ్, కుమార్తె వర్ష ల పర్యవేక్షణ పెద్ద ఎత్తున నాలుగు రాష్ట్రాలలో విస్తృతంగా ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. నలుగురు సిబ్బందితో 50 లక్షల పెట్టుబడితో ప్రారంభమైన ఈ సంస్థ నేడు 21, 600 మందికి పైగా ఉద్యోగులను కలిగి ఉండి ఏడు వేల 300 కోట్ల టర్నవర్ ను కలిగి ఉందని వారు పేర్కొన్నారు. అదేవిధంగా 856 కస్టమర్ టచ్ పాయింట్స్ ద్వారా వేట 1,70 వేలకు పైగా వాహనాలను విక్రయిస్తూ 20 లక్షలకు పైగా వాహనాల సర్వీసింగ్ తో దేశంలోనే అతిపెద్ద ఆటోమొబైల్ గ్రూప్ గా వరుణ్ గ్రూప్ నిలిచిందన్నారు. వరుణ్ గ్రూప్ నేడు సుజుకి నాలుగు వీలర్, రెండు వీలర్ లలో ప్రపంచంలోనే నెంబర్ వన్ డీలర్ గా, అలాగే బజాజ్ టూ వీలర్ లో, త్రీ వీలర్ లోను ప్రపంచ నెంబర్ వన్ డీలర్ గా నిలిచిందన్నారు. 2011లో "నోవాటెల్ విశాఖపట్నం వరుణ్ బీచ్" హోటల్ తో హాస్పిటాలిటీ రంగంలో అడుగుపెట్టిన వరుణ్ గ్రూప్, ఈ ప్రాజెక్టుతో తూర్పు తీరంలో లగ్జరీకి కొత్త నిర్వచనం తీసుకువచ్చింది అన్నారు. ఆ తర్వాత నోవాటెల్ భీమిలి రిసార్ట్స్ మరియు "నోవాటెల్, విజయవాడ వరుణ్" ప్రారంభించి ఆతిథ్య రంగంలో తన స్థానాన్ని మరింత బలోపేతం చేసిందన్నారు. ఈ విస్తరణ ను కొనసాగిస్తూ ప్రస్తుతం బెంగళూరులో నోవాటెల్ మరియు ఐబి స్టయిల్ కాంబో ప్రాజెక్ట్ నిర్మాణంలో ఉందన్నారు. అలాగే విశాఖ బీచ్ రోడ్ లో వరుణ్ భే సౌండ్స్ ప్రాజెక్ట్ నిర్మాణం కొనసాగుతుందన్నారు. ఇది విశాఖపట్నం యొక్క ఐకానిక్ బీచ్ పై కొత్త ల్యాండ్ మార్క్ ప్రాజెక్ట్ అన్నారు. ఇది అధునీక లగ్జరీ కి చిహ్నంగా నిలవనుందన్నారు. కొత్త హాస్పిటాలిటీ ప్రాజెక్టులు నేటి ఉదయం అమరావతిలో శంకుస్థాపన జరిగాయని త్వరలో హైదరాబాద్లో కూడా రాబోతుందన్నారు. వరుణ్ గ్రూప్ వ్యాపార రంగంలో విజయాలతో పాటు సామాజిక బాధ్యతలోనూ ముందంజలో ఉందన్నారు 2009లో తన తల్లిదండ్రులు నవరత్నం కేశవరావు స్మారకార్థం రాష్ట్రవ్యాప్తంగా హెల్త్ సెంటర్లను స్థాపించామన్నారు ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా 9 హెల్త్ సెంటర్లు ప్రతి సంవత్సరం ఏడు లక్షలకు పైగా పేద ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందిస్తున్నామన్నారు. ఈ సేవల వల్ల పేద ప్రజలకు సంవత్సరానికి కనీసం 40 కోట్లకు పైగా ఆదా అవుతుందన్నారు. అలాగే 2010లో నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలని లక్ష్యంతో 7 ట్రైనింగ్ ఇన్స్టిట్యూషన్లు ప్రారంభించామని ఇప్పటివరకు 4,000 మందికి పైగా యువతీ యువకులు అక్కడ శిక్షణ పొంది ఉద్యోగాలు పొందారన్నారు. వరుణ్ గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ వరుణ్ దేవ్ మాట్లాడుతూ తన తండ్రి ప్రభు కిషోర్ క్రమశిక్షణ నిబద్ధత సమగ్ర దృష్టి నిజాయితీ వంటి విలువలతో వరుణ్ గ్రూపును వివిధ రంగాల్లో విస్తరింప చేశారన్నారు. ఉద్యోగులు, కస్టమర్లు, ప్రిన్సిపుల్స్, బ్యాంకులు మరియు ప్రభుత్వం అనే ఐదు వేళ్ల సిద్ధాంతం పట్ల ఆయన నిబద్ధత గ్రూప్ యొక్క నిరంతర విజయానికి మూల స్తంభముగా నిలిచిందన్నారు. వారు ఇచ్చిన స్ఫూర్తితో సంస్థ పరిధిని మరింత విస్తరించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు.

## డీఎస్సీ విజేతలకు నియామక పత్రాలు అందించే కార్యక్రమానికి హాజరుకండి

### -డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కు మంత్రి లోకేష్ ఆహ్వానం



**అమరావతి,సెప్టెంబరు 22 (వార్తాప్రభ) :** రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ను ఆయన ఛాంబర్ లో విద్య, ఐటి శాఖల మంత్రి లోకేష్ సోమవారం మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ నెల 25న మెగా డీఎస్సీ విజేతలకు నియామక ఉత్తర్వులు అందించే కార్యక్రమానికి హాజరు కావాలని పవన్ కల్యాణ్ ను ఆహ్వానించారు. గత అయిదేళ్లలో ఒక్క టీచర్ పోస్టు భర్తీ చేయకపోగా, మెగా డీఎస్సీని అడ్డుకునేందుకు ప్రత్యర్థులు దాదాపు 106 కేసులు వేశారని తెలిపారు. కూటమి ప్రభుత్వంలో ఇచ్చిన మాట నిలుపుకుందని తెలిపారు. దీనివల్ల ఏళ్ళ తరబడి ఎదురుచూస్తున్న నిరుద్యోగ టీచర్ల కలలు సాకారం అయ్యాయని మంత్రి లోకేష్ చెప్పారు.

## ఆధ్యాత్మికత చింతనతో సంగీతాన్ని ఆస్వాదించే కార్యక్రమం అభినందనీయం

- బి.బి.ఏ.కు గౌరవ రెండవ అదనపు జిల్లా జడ్జి శ్రీ ఏ సత్యానంద్ ప్రశంస
- బెజవాడ బార్ అసోసియేషన్ లో అమ్మవారి సంకీర్తన లాపన









**విజయవాడ, సెప్టెంబరు 22 (వార్తాప్రభ) :** దసరా నవరాత్రుల సందర్భంగా ది బెజవాడ బార్ అసోసియేషన్ లో సోమవారం అమ్మవారి సంకీర్తలాపన జరిగినది. ముంబై నుంచి ప్రముఖ గాయని వరలక్ష్మీ నారాయణ మరియు ఆమె గ్రూప్ సభ్యులు దుర్గా సుకర, సిహెచ్ రాజ్యలక్ష్మి జి సుజాత ధారా ప్రసూన మొదలగువారు ది బెజవాడ బార్ అసోసియేషన్ కి వచ్చి అమ్మవారి సంకీర్తనలను మరియు అన్నమయ్య కీర్తనలను ఆలపించి సుమారు గంట పాటు న్యాయవాదులను భక్తి పారవశ్యంలోకి తీసుకువెళ్లారు. ఈ కార్యక్రమానికి న్యాయవాదులతో పాటు రెండవ అదనపు జిల్లా జడ్జి శ్రీ ఏ సత్యానంద్ గారు మరియు కమర్షియల్ కోర్టు జడ్జి శ్రీ ఓబులరెడ్డి గారు హాజరై భక్తి పాటలను శ్రద్ధగా ఆలకించారు. ఈ సందర్భంగా ఏ సత్యానంద గారు మాట్లాడుతూ న్యాయవాదులకు కేసులలో ఎంతో ఒత్తిడి ఉంటుందని ఈ క్రమంలో నిర్విరామంగా పనిచేయాల్సి ఉంటుందని ఇలాంటి జీవన శైలిలో ఈ విధమైన ఆధ్యాత్మిక చింతనతో సంగీతాన్ని ఆస్వాదించటం మా న్యాయమూర్తులకు, న్యాయవాదులకు కూడా ఎంతో రిలాక్సేషన్ ఇస్తుందని చెప్పారు. ఈ సందర్భంగా బి.బి.ఏ. శ్రీ ఏకే భాషా మాట్లాడుతూ ఆధ్యాత్మిక చింతన వలన మనసుకు ప్రశాంతత చేకూరతుందని ప్రతి ఒక్కరూ భక్తి భావంతో మెలగాలని ఈ విధంగా భక్తి పాటలతో బెజవాడ భారత్ సభ్యులను అలరింపజేసిన వరలక్ష్మి నారాయణ కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి సీనియర్ జూనియర్ న్యాయవాదులతో పాటు గుంటూరు బార్ ప్రెసిడెంట్ మరియు గవర్నింగ్ బాడీ సభ్యులు పాల్గొన్నారు. గుంటూరు భారత్ ప్రెసిడెంట్ మాట్లాడుతూ ఈ విధమైన ఆధ్యాత్మిక కార్యక్రమాలు గుంటూరు బార్ లో కూడా పెడతామని ఈ ఈ సంకీర్తలాపన మనసుకు ఎంతో ప్రశాంతతను చేకూర్చిందని గుంటూరు బార్ లో కూడా గాయని వరలక్ష్మి నారాయణ ని పిలిచి కీర్తన చేయిస్తామని పేర్కొన్నారు. ఈ విధమైన మంచి కార్యక్రమాన్ని పెట్టి వారిని కూడా బెజవాడ భారత్ అసోసియేషన్ కి ఆహ్వానించి నందుకు బి.బి.ఏ. ప్రెసిడెంట్ కి ధన్యవాదాలు తెలియజేశారు.

## సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ నవ్య శ్రీ



**కూకట్ పల్లి,సెప్టెంబర్ 22(వార్తా ప్రభ):**పూలను పూజిస్తూ,ప్రకృతిని ఆరాధిస్తూ మహిళలు అత్యంత వైభవంగా నిర్వహించుకునే బతుకమ్మ పండగ అని జలగం నవ్య శ్రీ అన్నారు.ఆదివారం మహాలయ అమావాస్య సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గంలో బతుకమ్మ వేడుకలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా నవ్య శ్రీ మాట్లాడుతూసంస్కృతి సంప్రదాయలకు ఆడపడుచుల ఔన్నత్యానికి ప్రతీకైన బతుకమ్మ పండుగను ఆడపడుచులందరూ కలిసి తెలంగాణ రాష్ట్రంలో సంతోషంగా జరుపుకుంటారని అన్నారు. మొదటి రోజు ఎంగిలిపూల బతుకమ్మ నుంచి మొదలై చివరి రోజు సద్దుల బతుకమ్మ వరకూ తొమ్మిది రోజుల పాటు బతుకమ్మ ఆటపాటలతో రాష్ట్రమంత పండుగల జరుపుకుంటారని తెలిపారు.

## ప్రేమ కుమార్ ముదిరాజ్ పార్తివదేహానికి నివాళులర్పించిన వడ్డేపల్లి



**కూకట్ పల్లి, సెప్టెంబర్ 22(వార్తా ప్రభ):**బాలానగర్ డివిజన్ బిఆర్ఎస్ మహిళా నాయకురాలు స్వాతి ముదిరాజ్ మామ ప్రేమ్ కుమార్ కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం స్వర్గస్తులైనారు.స్థానిక నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు ఫతేనగర్ లోని స్మశాన వాటికకు చేరుకుని అంతక్రియలో పాల్గొన్నారు. ప్రేమ్ కుమార్ పార్థివ దేహానికి రాజేశ్వరరావు నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రేమ్ కుమార్ మృతి పట్ల సంతాపం తెలియజేశారు

## మలయాళీలకు ఓనం పండుగ శుభాకాంక్షలు...

**టిపిసిసి ఉపాధ్యక్షుడు బండి రమేష్....**




**కూకట్ పల్లి, సెప్టెంబర్ 22 (వార్తాప్రభ):**మలయాళీల రాష్ట్ర పండుగ ఓనం పండుగని టిపిసిసి ఉపాధ్యక్షులు బండి రమేష్ పేర్కొన్నారు.ఓనం పండుగను పురస్కరించుకొని కూకట్పల్లి నియోజకవర్గంలో ఉన్న మలయాళీలు నవోదయ కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కూకట్పల్లిలో ఆదివారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి టి పి సి సి ఉపాధ్యక్షుడు కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మలియాలీలకు పండుగ శు భాకాంక్షలు అభినందనలు తెలియజేశారు. దేశంలో అత్యధిక అక్షరాస్యత ఉన్న రాష్ట్రం కేరళ అని అలాంటి విద్యాధికులు ప్రపంచవ్యాప్తంగా తమ సేవలను అందించడం అభినందనీయమన్నారూ. మలయాళీలు ఎక్కడికి వెళ్లినా అక్కడ స్థానికులతో సోదర భావంతో మెలగడం వారితో కలిసి పోవడం మంచి పరిణామం అన్నారు.కూకట్పల్లిలోనే కాకుండా తెలంగాణ వ్యాప్తంగా ఎక్కడ నివసిస్తున్న మలయాళీ సోదరులకు అయినా ప్రభుత్వ పరంగా ఎలాంటి అవసరం వచ్చినా వారికి సహాయ సహకారాలు అందించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉంటుందన్నారు.కేరళ వాసులు ఎక్కడికి వెళ్లినా వారి సంస్కృతిని కాపాడుకుంటూ ఉండటం అభినందనీయం అన్నారు.ఈ సందర్భంగా మలయాళీ మహిళలు నిర్వహించిన ఆటపాటలు ఆహుతులను విశేషంగా అలరించాయి.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రతినిధులు సురేంద్రన్ బాబు, మేఘనాథ్,గొట్టిముక్కల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశంస పత్రం అందుకున్న సెక్రెటరీ కృష్ణ



భద్రాద్రి కొత్తగూడెం సెప్టెంబర్ 22 :(వార్తా ప్రభ ప్రతినిధి) బిట్స్ ఫిలని ఆడిటోరియం హైదరాబాద్ లో జరిగిన "అమ్మఒడి.. నా తెలంగాణ" కార్యక్రమం లో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శ్రీ జిష్ణు దేవ్ వర్మ , బండారు ధాత్తత్రేయ మాజీ హర్యానా గవర్నర్ చేతుల మీదుగా ప్రశంస పత్ర అవార్డు తీసుకున్న రాఘవపురం సెక్రెటరీ కుంచం, కృష్ణ ఈ సందర్భంగా పలువురు అభినందనలు తెలిపారు

# దేశ ప్రగతికి కేరాఫ్ అడ్రస్ మోడీ!!

- క్రమశిక్షణకు మారుపేరు బిజేపీ
- నమో మారథాన్ డ్రగ్స్ రహిత సమాజం కోసం
- సేవా అభియాన్ అసెంబ్లీ కన్వీనర్ కొండపర్తి సంజీవ్ కుమార్







**పెద్దపల్లి/ గోదావరిఖని: సెప్టెంబర్ 22 (వార్తాప్రభ ప్రతినిధి)**దేశ ప్రగతికి కేరాఫ్ అడ్రస్ నరేంద్ర మోడీ అని సేవా అభియాన్ అసెంబ్లీ కన్వీనర్ కొండపర్తి సంజీవ్ కుమార్ అన్నారు. ఈ మేరకు సోమవారం సేవా పక్వాడ కార్యక్రమం నేపథ్యంలో నమో మారథాన్ నిర్వహించారు. గోదావరిఖని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం నుండి ప్రధాన చౌరస్తా వరకు యువకులు అధిక సంఖ్యలో మారథాన్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కన్వీనర్ సంజీవ్ కుమార్ మాట్లాడుతూ...... క్రమశిక్షణకు మారుపేరు బీజేపీ అని డ్రగ్స్ రహిత సమాజం కోసం ప్రధాని మోడీ ఇచ్చిన సంకల్పం ప్రకారం యువత చెడు మార్గం వైపు దృష్టి సారించకుండా నవభారత నిర్మాణంలో కీలకమైన పాత్ర పోషించే విధంగా దృష్టి సారించాలి అని అన్నారు. యువతకు అవగాహన కల్పిస్తేనే భావితరం బాగుపడుతుంది అని అందుకే అవగాహన కల్పించటమే సేవా అభియాన్ ప్రధానమైన ఉద్దేశం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి కోమళ్ల మహేష్, భూమయ్య, అపర్ణ, పవన్, విశ్వాస్, రమేష్, ఆకాష్, శంకర్, శివరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమమే ప్రధాని మోడీ లక్ష్యం!!

- రైతుల అభ్యున్నతికై సంవత్సరానికి 6వేలు పెట్టుబడి సాయం
- చిన్న, సన్నకారు రైతులకు కిసాన్ మాన్ ధన్ 3వేలు పెన్షన్
- కేంద్ర ప్రభుత్వ పథకాలకు రైతన్నల జేజేలు
- కృతజ్ఞతతో ఎడ్లబండ్లపై అన్నదాతల అభినందన యాత్ర
- రామగుండం బిజెపి ఇన్చార్జి కందుల సంధ్యారాణి





**పెద్దపల్లి/ పాలకుర్తి: సెప్టెంబర్ 22 (వార్తాప్రభ ప్రతినిధి)**రైతుల సంక్షేమమే ప్రధాని మోడీ లక్ష్యం అని రామగుండం బిజెపి ఇన్చార్జి కందుల సంధ్యారాణి అన్నారు. ఈ మేరకు సోమవారం నియోజకవర్గం పరిధిలోని పాలకుర్తి మండలం కుక్కల గూడూరు గ్రామంలో కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలకు జేజేలు కొడుతూ రైతన్నలు ఎడ్ల బండిపై ప్రధాని మోడీకి కృతజ్ఞతలు తెలియజేస్తూ అన్నదాత అభినందన యాత్ర చేపట్టారు. ఈ కార్యక్రమానికి బిజెపి నేత సంధ్యారాణి ముఖ్య అతిథిగా హాజరై యాత్రను పచ్చజెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ...... కేంద్ర ప్రభుత్వం రైతుల అభ్యున్నతికై సంవత్సరానికి 6వేలు వ్యవసాయ పెట్టుబడి సాయం అందజేస్తున్నదని అన్నారు. చిన్న, సన్నకారు రైతులకు వృద్ధాప్యంలో కిసాన్ మాన్ ధన్ పథకం ద్వారా 3వేలు పెన్షన్ ఇస్తున్నది అని తెలిపా. కృతజ్ఞతతో ఎడ్లబండ్లపై అన్నదాతల అభినందన యాత్ర చేపట్టడం హర్షనీయం అని అన్నారు. సేవా పక్వాడా కార్యక్రమంలో భాగంగా బిజెపి మహిళా నేత కందుల సంధ్యారాణి సైతం ఎడ్ల బండి నడపడం కొస మెరుపు. ఈ కార్యక్రమంలో నరేష్, రాములు, రామన్న, లక్ష్మణ్, శ్రీనివాస్, తిరుపతి, కుమార్, చిన్నయ్య, శంకరయ్య, సాయి, జలంధర్, అధిక సంఖ్యలో రైతులు తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాల నియంత్రణకు వారియర్లు!!

- ప్రజలకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించాలి
- సైబర్ వారియర్లకు టీ షర్టు పంపిణీ
- రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా






**పెద్దపల్లి/ గోదావరిఖని: సెప్టెంబర్ 22 (వార్తాప్రభ ప్రతినిధి)**పోలీస్ కమిషనరేట్ పరిధిలోని స్టేషన్లలో సైబర్ నేరాలను అరికట్టేందుకు సైబర్ వారియర్లను నియమించినట్లు రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు. పోలీస్ కమిషనర్ కార్యాలయంలో సోమవారం సైబర్ వారియర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ సైబర్ నేరాల నియంత్రణలో సైబర్ వారియర్లదే కీలక పాత్ర, కీలక బాధ్యతని అన్నారు. సైబర్ నేరానికి గురైతే బాధితులు వెంటనే 1930 నంబర్‌కు కాల్ చేయాలి లేదా వెబ్‌సైట్ ద్వారా ఫిర్యాదు చేయాలన్నారు. అనంతరం సైబర్ వారియర్లకు ప్రత్యేక టీ-షర్టులను కమిషనర్ అందజేశారు. సైబర్ నేరాలపై ఫిర్యాదులు వచ్చినప్పుడు వెంటనే స్పందించి బాధితులకు న్యాయం జరిగేలా తగు చర్యలు తీసుకోవడానికి అవసరమైన శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. ఈ సమావేశంలో సైబర్ క్రైమ్ ఇన్ స్పెక్టర్ శ్రీనివాస్, సిసిపిఎస్ ఇన్ స్పెక్టర్ కృష్ణమూర్తి, సిసి హరీష్, సైబర్ వారియర్లు, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# సైబర్ నేరాల బారిన పడకుండా ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలి : కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్

**లక్ష్మీదేవిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎదురుగడ్డ గ్రామంలో కొత్తగూడెం సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో కమ్యూనిటీ కనెక్ట్ ప్రోగ్రాం**






**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సెప్టెంబర్ 22 :(వార్తా ప్రభ ప్రతినిధి)** జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ ఆదేశాల మేరకు కొత్తగూడెం డిఎస్పి రెహమాన్ ఆధ్వర్యంలో సోమవారం లక్ష్మీదేవిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎదురుగడ్డ గ్రామంలో కమ్యూనిటీ కనెక్ట్ ప్రోగ్రాం ను నిర్వహించారు. సుమారుగా 250 ఇండ్లలో సోదాలు చేశారు పత్రాలు నెంబర్ ప్లేట్లు లేని 100 ద్విచక్ర వాహనాలను,08 ఆటోలను సీజ్ చేయడం జరిగింది.సుమారుగా 20,000/- రూపాయల విలువగల మద్యం బాటిళ్లను స్వాదీనం చేసుకుని అక్రమంగా బెల్ట్ షాపులను నడుపుతున్న 05 గురు వ్యక్తులపై కేసులు నమోదు చేశారు ఈ తనిఖీలలో అక్రమంగా నిల్వ ఉంచిన 128 గ్యాస్ సిలిండర్లను స్వాదీనం చేసుకుని కనకరాజు అను వ్యక్తిపై కేసు నమోదు చేశారు.2000/- రూపాయల విలువ గల గుట్కా ప్యాకెట్లను సీజ్ చేసి కేసులు నమోదు చేశారు.అనంతరం కొత్తగూడెం డిఎస్పి రెహమాన్ స్థానిక ప్రజలతో సమావేశాన్ని ఏర్పాటు చేసి పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చట్ట వ్యతిరేక మరియు సాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తుల గురించి సమాచారం తెలిస్తే వెంటనే పోలీసు వారికి సమాచారం అందించాలని కోరారు.తమ ప్రాంతంలో ఎలాంటి సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకువస్తే సంబంధిత అధికారులతో మాట్లాడి వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.మట్కా,జూదం,బెట్టింగ్,గంజాయి రవాణా వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేకంగా నిఘా ఏర్పాటు చేయడమైనదని తెలిపారు.అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తుల సమాచారం తెలిపిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలియజేసారు.విపత్కర సమయాల్లో ఆపదలో ఉన్నప్పుడు డయల్ 100 నకు ఫోన్ చేసి పోలీస్ వారి సేవలను పొందాలని తెలిపారు.సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.నేరాల నియంత్రణ కొరకు తమ నివాస ప్రాంతాలలో సీసి కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.మద్యం సేవించి వాహనాలను నడుపుతూ రోడ్డు ప్రమాదాలకు గురి కావద్దని,ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కొత్తగూడెం 2టౌన్ సీఐ ప్రతాప్,చుంచుపల్లి సీఐ వెంకటేశ్వర్లు,1టౌన్ సీఐ కరుణాకర్,3టౌన్ సీఐ శివప్రసాద్ మరియు ఎస్సైలు రమణా రెడ్డి,భాదవత్ రవి,సిబ్బంది పాల్గొన్నారు.

# వార్తా ప్రభ
# హైదరాబాద్

## గ్రేటర్ ఎక్సలెన్సీ అవార్డు గ్రహీత నాగా సీతారాములుకు ఘన సన్మానం



**భద్రాద్రి కొత్తగూడెం సెప్టెంబర్ 22 :(వార్తా ప్రభ ప్రతినిధి)**సుజాతనగర్, గ్రేటర్ ఎక్సలెన్సీ అవార్డు అందుకున్న టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు ను సుజాతనగర్ లోని వారి నివాసంలో సోమవారం పాల్వంచ పట్టణ ఐఎన్టీయూసీ అధ్యక్షులు బాణోత్ బాలు నాయక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాము నాయక్, లాలు నాయక్, తులసీరాం నాయక్, టెలికం సభ్యులు బోదాస్ కనకరాజు, సీనియర్ నాయకులు కున్సోత్ కిషన్, మంగీలాల్, చంటి, రాజు, కళ్యాణ్, రత్నాకర్ లు శాలువాతో సన్మానించి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎవరికి ఏ ఆపద వచ్చిన నేనున్నా అంటూ సేవా కార్యక్రమాలు చేస్తు అందరివాడిగా పేరున్న నాగా సీతా రాములు అని అన్నారు ప్రజల అవసరాలను గుర్తించి, స్పందించి, అందించే సేవ చేయడంలో మరింతగా ముందుకు సాగాలని కోరారు.

## నాగండ్లను సత్కరించిన కాలనీవాసులు!!

**డీజేఎఫ్ జాయింట్ సెక్రెటరీకి ఆత్మీయ సన్మానం**






**పెద్దపల్లి/ గోదావరిఖని: సెప్టెంబర్ 22 (వార్తాప్రభ ప్రతినిధి)**ఇటీవల డెమొక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్ డిజెఎఫ్ జాయింట్ సెక్రెటరీగా ఎన్నికైన డాక్టర్ నాగండ్ల రవికుమార్ ను గోదావరిఖని పద్మావతి కాలనీ వాసులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాటా ్లడుతూ...... అతి తక్కువ కాలంలోనే జర్నలిస్టుగా, ఒక జర్నలిస్టు యూనియన్ కు సంయుక్త కార్యదర్శిగా ఎన్నిక కావడం అభినందనీయమని ప్రశంసించారు. రాబోవు రోజుల్లో ప్రజా సమస్యలను పరిష్కరించే దిశగా వార్తా కథనాలు బహిర్గతం చేయాలి అని పలువురు కోరారు. ప్రభుత్వ యంత్రాంగానికి ప్రజలకు మధ్య వారిదిగా నిలుస్తూ గొప్ప పేరు సాధించాలని ఆశించారు. ఈ సత్కార కార్యక్రమంలో కాలనీవాసులు మురళీధర్ రావు, శ్రీనివాస్, సతీష్, లక్ష్మీనరసయ్య, శ్రీకాంత్, రఘు, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ భాషలో మెగా మ్యాజిక్!!

- యాసకు ప్రపంచంలో ప్రత్యేక గుర్తింపు
- కళాకారులను ప్రోత్సహించడం అభినందనీయం
- రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్



**పెద్దపల్లి/ గోదావరిఖని: సెప్టెంబర్ 22 (వార్తాప్రభ ప్రతినిధి)**తెలంగాణ భాషలో మెగా మ్యాజిక్ ఉంది అని రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. ఈ మేరకు సోమవారం హైదరాబాద్ రవీంద్రభారతిలో తెలంగాణ భాష సాంస్కృతిక శాఖ సాహిత్య అకాడమీ సౌజన్యంతో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో చందర్ అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా చందర్ మాట్లాడుతూ...... రామగుండం పారిశ్రామిక ప్రాంతానికి చెందిన కళాకారులను వసుంధర విజ్ఞాన వికాస మండలి వ్యవస్థాపన అధ్యక్షులు మధు ధర్మారెడ్డి ప్రోత్సహించడం అభినందనీయమని ప్రశంసించారు. కోల్ బెల్ట్ ప్రాంతం నుంచి దేశ రాజధాని నడి ఒడ్డున అవార్డులు ప్రధానం చేయడం గర్వించదగిన విషయమని సంతోషం వ్యక్తం చేశారు.

## స్టేడియం కోసం స్థలం కేటాయించండి

**మంత్రి శ్రీహరిని కోరిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్**

**జగిత్యాల, సెప్టెంబర్ 22 (వార్తాప్రభ ప్రతినిధి):** జగిత్యాల జిల్లా కేంద్రంలోని మినీ స్టేడియం క్రిడల నిర్వహణ కు ఇరుకుగా మారిందని చల్ గల్ వాలంతరిలో 10 ఎకరాల స్థలం స్టేడియం కోసం కేటాయించాలని క్రీడలు, పశు సంవర్ధక శాఖ మంత్రి వాకటి శ్రీహరిని జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ కోరారు. సోమవారం హైదరాబాద్ వెళ్లిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మంత్రి ఆఫీస్ కు వెళ్లి వినతిపత్రం అందజేశారు. జగిత్యాల పట్టణం నడి మధ్యలో ఉన్న వివేకానంద మినిస్టేడియం మధ్యలో ఇండోర్ స్టేడియం ఉండడంతో ఇరుకుగా మారిందన్నారు.

# ఎడిటోరియల్

## జగన్ హైరిస్క్ చేయబోతున్నారా...

## వారి పరిస్థితి ఏంటి ?

వైసీపీ అధినేత జగన్ విషయం చూసుకుంటే ఆయన ఒక నిర్ణయం తీసుకుంటే దాదాపుగా దానికే కట్టుబడి ముందుకు సాగుతారు. వెనక్కి వెళ్లే సమస్య ఉండదు. ఇపుడు అలాంటిదే ఒకటి జరిగింది. అదే అసెంబ్లీకి ఆయన హాజరు కాకపోవడం. ఇది ఆయన స్వయంగా తీసుకున్న నిర్ణయమా లేక సలహాదారులు ఇచ్చిన సూచన అన్నది తెలియదు కానీ అదే ఇపుడు వైసీపీ మొత్తం రాజకీయ భవిష్యత్తునే ప్రశ్నించేలా ఉందని అంటున్నారు. నిజానికి వైసీపీ 11 సీట్లకు పరిమితం అయిన వేళ అసెంబ్లీకి దూరంగా ఉండాలని ఎవరూ అనుకోని ఉండరనే చెబుతున్నారు. జగన్ కే కనుక ఆ ఉద్దేశ్యం ఉండి ఉంటే అందరితో కలసి సభకు వచ్చి ఎమ్మెల్యేగా ప్రమాణం చేసి ఉండరని అంటున్నారు.వైసీపీ అధినేత జగన్ మీద అసెంబ్లీకి హాజరు కావడం లేదు అన్న విషయంతో ప్రెషర్ ఎక్కువగా పడుతోంది. ఈ విషయం మీద హైకోర్టులో వైసీపీ పిటిషన్ దాఖలు చేసినా శాసన వ్యవస్థలో న్యాయస్థానాలు పెద్దగా జోక్యం చేసుకోవు. దాంతో కోర్టులో విషయం ఉందని చెప్పినా పెద్దగా ఉపయోగం ఉండదు, మరో వైపు చూస్తే అనర్హత వేటు వేయడానికి అసెంబ్లీ రూల్స్ ప్రకారం వీలు ఉంటే కనుక వైసీపీకి అది మరింత ఇబ్బందిగా ఉంటుంది అని అంటున్నారు. దాంతో ఆ నిర్ణయం కంటే తామే రాజీనామాలు చేసి బయటకు వస్తే ఎలా ఉంటుంది అన్నదే ఆ పార్టీ ఆలోచనగా చెబుతున్నారు.అనుకోని విధంగా ఉప ఎన్నికలు వచ్చి పడితే మాత్రం వైసీపీ ఎమ్మెల్యేలకు అది చాలా ఇబ్బంది అని అంటున్నారు. ఎందుకంటే గత పదిహేను నెలలుగా వారు ప్రజలలో పెద్దగా లేరు. అలాగని అసెంబ్లీలో వారి గొంతు వినిపించడం లేదు. మరో వైపు తమ సమస్యలు ప్రస్తావించని తమకు కనబడని ఎమ్మెల్యేల తీరు మీద ఆయా నియోజకవర్గం ప్రజలలో కూడా గుస్సా ఉందని అంటున్నారు. చాలా నియోజకవర్గాలలో అయితే ఎమ్మెల్యేలు ఎవరో కూడా జనాలు మరచిపోతున్నారని సెటైర్లు పడుతున్నాయి. ఇపుడు రాజీనామాలు చేసి కోరి ఎన్నికలు తెచ్చి జనం లోకి వెళ్తే వారి మద్దతు ఏ విధంగా దక్కుతుంది అన్నదే చర్చగా ఉంది.మరో వైపు చూస్తే ఏపీలో టీడీపీ కూటమి బలంగా ఉంది. మూడు పార్టీల మధ్య సఖ్యత ఉంది. అంతా కలసి ఉప ఎన్నికలను చాలెంజ్ గా తీసుకుంటే కనుక వైసీపీకి కత్తి మీద సాము అవుతుంది అని అంటున్నారు. పైగా చేతిలో అధికారం ఉంది. అది కూడా అడ్వాంటేజ్ గా కూటమికి ఎటూ ఉంటుంది. ఇంకో వైపు చూస్తే మరో మూడున్నర నెలల పాటు అధికారం కూటమికి ఉన్న వేళ ప్రజలు కూడా సహజంగానే అధికార పక్షం వైపే మొగ్గు చూపిస్తారు అని అంటున్నారు.

## అమ్మవారిని దర్శించుకున్న ప్రముఖ సినీ సంగీత దర్శకులు మణిశర్మ.



**విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 22 :(వార్తా ప్రభ ప్రతినిధి)**దసరా శరన్నవరాత్రుల్లో భాగంగా తొలి రోజు బాలా త్రిపుర సుందరీ దేవిగా దర్శనమిస్తున్న అమ్మవారిని ప్రముఖ సినీ సంగీత దర్శకులు మణిశర్మ తన బృందంతో కలిసి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మణిశర్మ మాట్లాడుతూ... అమ్మవారిని దర్శించుకోవడం ఆనందంగా ఉందని చెప్పారు. ప్రభుత్వం మంచి ఏర్పాట్లు చేసిందని కితాబిచ్చారు. ప్రజలందరికీ అమ్మవారి ఆశీస్సులు ఉండాలని, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు.

## బుద్ధు వారి గుడిలో వైభవంగా ప్రారంభమైన దసరా ఉత్సవాలు

**శ్రీ బాల త్రిపుర సుందరీ దేవిగా దర్శనం ఇచ్చిన శ్రీ గంగా పార్వతీ సమేత వసంత మల్లికార్జున దేవస్థానం నందు శ్రీ గంగా పార్వతీ దేవి**



**విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 22 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని బ్రాహ్మణ వీధిలో వేంచేసి ఉన్న శ్రీ గంగా పార్వతీ సమేత వసంత మల్లిఖార్జున స్వామి ఆలయం (బుద్ధు వారి గుడిలో) అమ్మవారు సోమవారం దసరా ఉత్సవాల సందర్భంగా అలంకారము బాల త్రిపుర సుందరి దేవిగా భక్తులకు దర్శనమిస్తున్నారు. అట్లాగే దేవస్థానము నందు దీపాలంకరణ అనేక రకాల అలంకారాలతో దసరా ఉత్సవాలు జరుగుతుంది . కేశినేని శివనాథ్ చిన్ని నిర్వహిస్తున్న కార్యక్రమం విజయవాడ దసరా ఉత్సవ్ కార్యక్రమం దిగ్విజయం అవ్వాలని ఎటువంటి ఆటంకాలు లేకుండా జరగాలని శ్రీ కనకదుర్గమ్మ తల్లిని శ్రీ గంగా పార్వతి మాత వారి ఆశీస్సులు ఎంపీ కి మరియు ప్రజలు భక్తులు ఆరోగ్యం అష్టైశ్వర్యులతో ఉండాలని గంగా పార్వతి మాతను ప్రార్థిస్తూ ఈ కార్యక్రమంలో చైర్మన్ గుడి చైర్మన్, కమిటీ సభ్యులు పిల్ల సుదర్శన్ రావు చైర్మన్ ఉప్పాడి రాము, పూనూరి గంగాధర్ , పలివేల బుజ్జి, ఆనంద్ చింతాడ , కుమార్, నంది విజయలక్ష్మి, గండికోట పుష్పవతి, దుర్గి భార్గవి, శ్రీదుర్గ సిహెచ్ చంద్రశేఖర్, పురోహితులు కందుల వెంకటేశ్వర రెడ్డి ఈవో తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ ఆంధ్రా, స్వచ్ఛ దివాస్ అర్థం తెలియాలంటే.....

# బెజవాడ ప్రభుత్వం ఆసుపత్రిలో సిటీ స్కాన్ విభాగాన్ని సందర్శించండి

**అక్కడున్న పురుషుల మరుగు డొడ్లు చూడాల్సిందే.....**

(యేమినేని వెంకట రమణ)







**విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 22 :(వార్తా ప్రభ ప్రతినిధి)** బెజవాడలో కోట్లాది రూపాయల వెచ్చించి నిర్మించిన సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో అన్ని విభాగాల నిర్వహణ ఎలా ఉన్నాగానీ సిటీ స్కాన్ విభాగం లో పారిశుధ్య నిర్వహణ మాత్రం స్వచ్ఛ ఆంధ్రా, స్వచ్ఛ దివాస్ లక్ష్యాన్ని తూట్లు పొడిసినట్టు అద్దంలా గోచరిస్తుందని ఆ మరుగు దొడ్లు చూసిన రారెవ్వరైనా ఔరా అంటూ నోరెళ్ళబెట్టాల్సిందే....ఒకవైపు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పరిసరాల పరిశుభ్రత, ప్రజల ఆరోగ్యం పై దృష్టి సారిస్తున్నారు. నిత్యం వేలాదిమంది తమ తమ అనారోగ్య సమస్యలు పరిష్కరంకోసం ప్రభుత్వం ఆసుపత్రికి పరుగులు తీస్తున్నారు. అక్కడ మెరుగైన వైద్యం సేవలు కూడా అందుతున్నాయి. ఎటొచ్చీ పారిశుధ్యం మాత్రం పడకేసచిందని రోగులు ఆరోపిస్తున్నారు. వారి ఆరోపణలు పట్టించుకోని సిటీ స్కాన్ విభాగం అధికారులు సుమారు 15 రోజులుగా నిద్రావస్థలోనే వున్నారు.

**ప్రపంచంలోనే ఇలాంటి మరుగు దొడ్డిని ఎక్కడా చూసుందరు** బెజవాడ ప్రభుత్వ (కొత్త) ఆసుపత్రి సిటీ స్కాన్ విభాగంలో ఉన్న మరుగు దొడ్డి ప్రపంచంలో ఏ దేశంలో వెతికినా ఇలాంటి ఆధునిక మరుగు దొడ్డిని ఎవ్వరూ చూసుందరు.విజయవాడ ఉత్సవ్, దసరా పండుగ సందర్భంగా నగరానికి వస్తున్న భక్తులకు, సందర్శికులకు టికెట్ పెట్టి దీన్ని చూపించి సొమ్ము చేసుకోవాలనుకొనే వారికి టెండర్లు పిలిపించి... ప్రజలను ఇక్కడకి మళ్లిస్తే ప్రభుత్వం కి ఆదాయం రావడం ఖాయం... సుమారు 15 రోజుల క్రితం ""వార్తా ప్రభ దినపత్రిక "" ప్రతినిధి ఈ అధ్వాన్న స్థితిలో ఉన్న మరుగు దొడ్ల ఫోటోలు అక్కడ సిబ్బందికి చూపించగా ఠాగూర్ సినిమా సీన్ లాగా హడావుడి చేశారు. ఇక అంతే విషయం మరుగున పడింది. ఈ సోమవారం చూస్తే ఏ మాత్రం మార్పులు చేర్పులు జరగలేదు. ఎమో ఇదొక ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం కాబోలు అధికారులే సమాధానం చెప్పాలి

# శ్రీ కనకదుర్గమ్మ అన్నవారిని దర్శించుకున్న దేవాదాయ శాఖ మంత్రి

## భక్తులకు ఏర్పాట్లు శబాష్



**విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 22 :(వార్తా ప్రభ ప్రతినిధి)**దసరా పండుగ తొలిరోజు శ్రీ కనకదుర్గమ్మ వారిని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం నారాయణ రెడ్డి సోమవారం దర్శించుకున్నారు.శ్రీ విశ్వావసు నామ సంవత్సర దసరా మహోత్సవాలు సందర్భంగా తొలిరోజు ఆశ్వయుజ శుద్ధ పాడ్యమి సోమవారం శ్రీ బాలా త్రిపుర సుందరీ దేవి అలంకృత అమ్మవారిని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి దర్శించుకున్నారు. అనంతరం వేద పండితుల ఆశీర్వచనం తీసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు మీడియా పాయింట్ వద్ద మాట్లాడుతూ అందరికి దసరా శరన్నవరాత్రుల శుభాకాంక్షలు తెలియజేశారు. భక్తులు భక్తిశ్రద్ధలతో అమ్మవారిని ఆధ్యాత్మికత వాతావరణంలో దర్శించుకుంటున్నారని తెలిపారు. పటిష్టమైన ఏర్పాట్లు చేయడం వల్ల ఎక్కడా ఎలాంటి ఇబ్బంది లేకుండా భక్తులు అమ్మవారిని దర్శించుకుని వెళ్తున్నారని తెలిపారు. క్యూలైన్లు అన్ని సజావుగా సాగుతున్నాయని .. అన్ని విభాగాలు సమన్వయంతో పని చేస్తున్నట్లు తెలిపారు. భక్తులకు ఇబ్బందులు లేకుండా ప్రోటోకాల్ దర్శనాలకు ప్రత్యేకంగా స్లాట్లు కేటాయించినట్లు తెలిపారు దాదాపు 4,000 మంది పోలీస్ సిబ్బంది విధుల్లో ఉన్నారని.. ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భక్తుల భద్రతను పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. సమిష్టి సహకారంతో రాష్ట్ర పండుగను విజయవంతం చేద్దామని పిలుపునిచ్చారు. ప్రత్యేక అధికారులు కూడా ప్రతి సెక్టార్ లోను విధులు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. చిన్నచిన్న లోపాలు ఏవైనా ఉంటే వాటిని సరిదిద్దుకొని ముందుకు వెళ్తున్నట్లు మంత్రివర్యులు వివరించారు.

# అధికారుల నిరంతర పర్యవేక్షణ కచ్చితంగా ఉండాలి

**విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర**



**విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 22 :(వార్తా ప్రభ ప్రతినిధి)** అధికారుల నిరంతర పర్యవేక్షణ కచ్చితంగా ఉండాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ యం అన్నారు. సోమవారము ఉదయం తన పర్యటనలో భాగంగా వినాయకుని గుడి, కెనాల్ రోడ్, కృష్ణవేణి ఘాట్, భవాని ఘాట్, పున్నమి ఘాట్, అమరావతి స్టాక్ పాయింట్, క్యూలైన్లో, వాటర్ పాయింట్లు, మరుగుదొడ్ల పాయింట్లు, కేశఖండనశాల, ప్రాంతాలన్నీ పర్యటించే క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ సిబ్బంది మొత్తం సమయపాలన కచ్చితంగా పాటించాలని, ప్రతి షిఫ్ట్ లో సిబ్బంది కచ్చితంగా హాజరు కావాలని, ప్రతి వాటర్ పాయింట్ వద్ద త్రాగునీరును అధికారులు పర్యవేక్షిస్తూ కమాండ్ కంట్రోల్ రూమ్ నుండి గంట గంటకు రిపోర్ట్ తీసుకుంటూ త్రాగునీటి కొరత లేకుండా చూసుకోవాలని, పారిశుధ్య నిర్వహణలో డ్రోన్లను వాడుతూ పారిశుధ్యంలో ఎటువంటి లోపం లేకుండా చూసుకోవాలని, మరుగుదొడ్లు పరిశుభ్రమైన వాతావరణం నెలకొల్పాలని, బయట డ్రమ్ములో




ఎల్లప్పుడూ మీరు అందుబాటులో ఉండాలని, ప్రతి మరుగుదొడ్డిలో అవసరమైన వస్తువులు కచ్చితంగా ఉండేటట్టు చూసుకోవాలని, అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూసుకోవాలని, అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఎటువంటి లోపం లేకుండా చూసుకోవాలని, అధికారులను ఆదేశించారు.ఈ పర్యటనలో చీఫ్ ఇంజనీర్ ఆర్. శ్రీనాథ్ రెడ్డి, చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కె. అర్జునరావు, చీఫ్ సిటీ ప్లానర్ కె. సంజయ్ రత్నకుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

# వైభవంగా మొదలైన చిట్టినగర్లో శ్రీ నగరాల సీతారామస్వామి శ్రీ మహాలక్ష్మీ అమ్మవార్ల దేవస్థానం దసరా ఉత్సవాలు



**విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 22 :(వార్తా ప్రభ ప్రతినిధి)** చిట్టినగర్ శ్రీ నగరాల శ్రీ మహాలక్ష్మీ అమ్మవారి దేవస్థానంలో కమిటీ వారి ఆధ్వర్యములో సోమవారం దసరా ఉత్సవాలు వైభవంగా మొదలైయ్యాయి.ది 22 సోమవారం నుండి అక్టోబర్ 2 గురువారం వరకు 11 రోజులు దసరా మహోత్సవములు జరుగుతాయని నిర్వాహకులు తెలిపారు. మొదటి రోజు ఉదయం చిట్టినగర్ శ్రీ మహాలక్ష్మీ అమ్మవార్ల దేవస్థానములో కమిటీ సభ్యులు ముదిలి గణేష్ విజయ గార్ల దంపతులచే కలశపూజ కార్యక్రమముతో దసరా ఉత్సవాలు ప్రారంభించారు. అమ్మవారికి ఈ రోజు పట్టుచీరను లింగిపిల్లి రామకృష్ణ,శివశంకర్, శాన జయవెంకటేష్,లు సమర్పించారు. ఉత్సవమూర్తి అమ్మవారికి పిళ్ళా రమేష్ పాత్రుడు దంపతులు, అమ్మవారికి పూలదండలు జగుపిళ్ల శ్రీనివాసరావు, రవికిరన్ గార్ల దంపతులు సమర్పించారు. శ్రీ మహాలక్ష్మీ అమ్మవారి అలంకారంలో భక్తులకు దర్శనమివ్వడం జరిగింది. మొదటిరోజు ముఖ్యఅతిధిగా దేవాదాయ, ధర్మాదాయశాఖా మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాసరావు మహాలక్ష్మి అమ్మవారి అలంకరణలో అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ కమిటివారు వెలంపల్లి కి ఆలయ మర్యాదలతో పూర్ణకుంభంతో స్వాగతం పలికి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వెలంపల్లి మాట్లాడుతూ ఇంద్రకీలాద్రిపై వెలసిన్న శ్రీ కనకదుర్గమ్మతల్లి దేవస్థానం తరువాత





అంతటి అంగరంగ వైభముగా కొత్తఅమ్మవారి దేవస్థానంలో దసరా మహోత్సవములు జరుగుతాయన్నారు. దసరా మొదటిరోజు వేలాదిమంది భక్తులు అమ్మవా రినిదర్శించుకున్నారు. వెలంపల్లికి దేవస్థానం ప్రధానకార్యదర్శి డాక్టర్ మరుపిళ్ల హనుమంతరావు, గౌరవ అధ్యక్ష్యులు బెవర సూర్యనారాయణ, కోశాధికారి పిళ్ళా శ్రీనివాసరావు (అడ్వకేట్) ఉపాధ్యాక్ష్యులు మరుపిళ్ల సత్యనారాయణ, సహాయకార్యదర్శులు పొట్నూరి రాజా, శీరం వెంకటరావు కార్యవర్గసభ్యులు మజ్జి శ్రీనివాసరావు, మజ్జి ఈశ్వరరావు, కామందుల నరసింహారావు, పిళ్ళా విజయ్ కుమార్ శాలువా కప్పి సత్కరించారు.


# సామాన్య భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకున్నాం

**అమ్మవారిని దర్శించుకున్న రాష్ట్ర హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత**



**విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 22 :(వార్తా ప్రభ ప్రతినిధి)**రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న స్త్రీ శక్తి పథకం విజయవంతంగా అమలవుతున్న నేపథ్యంలో ఈ ఏడాది భక్తుల సంఖ్య 20 లక్షల వరకు ఉండవచ్చని రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత అన్నారు. దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా తొలి రోజు బాలా త్రిపుర సుందరి దేవిగా దర్శనమిచ్చిన జగన్మాతను ఆమె దర్శించుకున్నారు. అనంతరం ఆమె మీడియా పాయింట్లో మాట్లాడుతూ సామాన్య భక్తులకు సంతృప్తికర దర్శన భాగ్యం కలిగించేందుకు జిల్లా యంత్రాంగం సమన్వయంతో పనిచేస్తుందని పేర్కొన్నారు. ప్రధానంగా దాదాపు 4500 మంది పోలీస్ సిబ్బంది భక్తుల భద్రత కోసం పనిచేస్తున్నారన్నారు. దేవాలయ కార్య నిర్వహణ అధికారి వీకే శీనా నాయక్ ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. దర్శనానంతరం వేద పండితులు అమ్మవారి చిత్రపటాన్ని, తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## దసరాఉత్సవాల మొదటి రోజు శ్రీ శైలపుత్రి దేవిలిగా దర్శనం ఇచ్చిన శ్రీ దేవి కరుమారి అమ్మన్ అమ్మవారు



**విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 22 :(వార్తా ప్రభ ప్రతినిధి)**వందే వాంఛితలాభాయ చంద్రార్ధకృతశేఖరామ్ ? వృషారూఢాం శూలధరాం శైలపుత్రీం యశస్వినీమ్ విజయవాడ సి వి ఆర్ ప్లై ఓవర్ బ్రిడ్జికి తూర్పు ముఖంగా 58 వ,డివిజన్ పరిధిలో ఉన్న స్వయసంభూ శ్రీ దేవీ కరుమారి అమ్మన్ శక్తి పీఠంలో సోమవారం ఉదయం సంప్రదాయం ప్రకారం దసరా ఉత్సవాలు ప్రారంభించారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ కరుమారి స్వామి ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ వేడుకలు ఘనంగా ప్రారంభించారు. అమ్మవారి ని వేలాదిమంది భక్తులు దర్శించుకున్నారు.

## శ్రీ విజయ దుర్గ రామలింగేశ్వర స్వామి ఆలయంలో దసరా శరన్నవరాత్రి మొదటి రోజు శ్రీ విజయ దుర్గ దేవిగా భక్తులకు దర్శనం





**విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 22 :(వార్తా ప్రభ ప్రతినిధి)**శ్రీ విజయ దుర్గ రామలింగేశ్వర స్వామి ఆలయంలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు సందర్భంగా మొదటి రోజు శ్రీ విజయ దుర్గ దేవిగా భక్తులకు అమ్మవారి దర్శనం ఇచ్చినట్లు ఆలయ ప్రధాన అర్చకులు చింతలపాటి సుబ్రహ్మణ్య శాస్త్రి, నాగ వెంకట పవన్ కుమార్ శర్మ, వెల్లడించారు , విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని భీమనవారిపేట పాల ఫ్యాక్టరీ ఎదురుగా ఉన్నటువంటి శ్రీ విజయదుర్గా రామలింగేశ్వర స్వామి వారి దేవస్థానంలో సోమవారం ప్రత్యేక కుంకుమ పూజ కార్యక్రమం నిర్వహించారు, అనంతరం పూజారి మాట్లాడుతూ దసరా శరన్నవరాత్రుల సందర్భంగా మొదటి రోజు శ్రీ విజయ దుర్గ దేవిగా భక్తులకు అమ్మవారి దర్శనం ఇచ్చారని ఈ సందర్భంగా వారు తెలిపారు, నవరాత్రులను పురస్కరించుకొని ఆలయంలో మండపారాధన, గణపతి పూజ, కలసా స్థాపన నిర్వహించామని తెలిపారు, భక్తులు అమ్మవారిని దర్శించుకునేందుకు వచ్చినటువంటి భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా కమిటీ వారి పర్యవేక్షణలో తీర్థ ప్రసాదాలను అందజేశారు, ఈ సంవత్సరం దసరా 11 రోజులు రావడంతో 11 రోజులు 11 అవతారాలతో అమ్మవారు భక్తులకు దర్శనం ఉన్నారని ఈ సందర్భంగా వారు తెలిపారు.

# మంత్రివర్యులు ఆనం తో కలిసి కనకదుర్గ అమ్మవారిని దర్శించుకున్న బైరెడ్డి,దారపనేని





**కనిగిరి సెప్టెంబర్ 22 వార్తా ప్రభ ప్రతినిధి** కనిగిరి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు కనిగిరి మాజీ ఎఎంసి చైర్మన్ దారపనేని చంద్రశేఖర్, పామూరు సింగిల్ విండో మాజీ అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డి దేవదాయ శాఖ మాత్యులు ఆనం రామనారాయణరెడ్డి తో ఇంద్ర కీలాద్రి పై వెలసియున్న శ్రీ కనక దుర్గ అమ్మవారిని సోమవారం దర్శించుకున్నారు. అమ్మవారు దసరా నవరాత్రులు సందర్భముగా మొదటి రోజు బాల త్రిపురసుందరీ దేవి అవతారము లో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా బైరెడ్డి,దారపనేని మాట్లాడుతూ చెడుపై మంచి సాధించిన విజయంగా,దుష్ట రాక్షసుడు అయిన మహిషాసురుడిని దుర్గ దేవి సంహరించిన విజయాన్ని విజయదశమి పండుగను జరుపుకుంటారని, దసరా నవరాత్రులు అని కూడా అంటారు అని తెలిపారు. ఈ దసరా నవరాత్రులు ఆశ్వయుజ శుద్ధ పాడ్యమి నుండి ఆశ్వయుజ శుద్ధ నవమి వరకు తొమ్మిది రోజులు దేవీ నవరాత్రులు పదవ రోజు విజయదశమి పండుగను జరుపుకుంటారు. మొదటి మూడు రోజులు పార్వతి దేవికి, తరువాత మూడు రోజులు లక్ష్మి దేవికి, తరువాత మూడు రోజులు సరస్వతి దేవికి పూజలు నిర్వహిస్తారు. పదవరోజు పార్వేట ఉంటూ దసరా పండుగ విజయదశమి నాడు జరుపుకోవడం జరుగుతుంది అని, నియోజకవర్గం లోని తెలుగు దేశం పార్టీ నాయకులకు, కార్యకర్తల కు, ప్రజలందరికీ దసరా నవరాత్రులు ప్రారంభం శుభాకాంక్షలు బైరెడ్డి జయరామిరెడ్డి,దారపనేని చంద్రశేఖర్ తెలిపారు.

## విజయవాడ దుర్గ అమ్మవారిని దర్శించుకున్న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కె.పవన్ కళ్యాణ్, మంత్రి నాదెండ్ల



**విజయవాడ పశ్చిమ, సెప్టెంబర్ 22 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ ఇంద్రకీలాద్రిపై అంగరంగ వైభవంగా సాగుతున్న దసరా మహోత్సవాలలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కె.పవన్ కళ్యాణ్, పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తో కలిసి అమ్మవారిని దర్శించుకున్నారు. వారికి రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, దేవాదాయ శాఖ కమిషనర్ కె. రామచంద్ర మోహన్, ఈవో శీనా నాయక్ స్వాగతం పలికారు. శరన్నవరాత్రుల్లో మొదటి రోజైన సోమవారం బాలా త్రిపుర సుందరి దేవిగా దర్శనమిస్తున్న అమ్మవారిని పవన్ కళ్యాణ్, నాదెండ్ల మనోహర్ దర్శించుకున్నారు. వారికి వేద పండితులు ఆశీర్వచనం అందజేశారు. అనంతరం దేవాదాయ శాఖ మంత్రి, కమిషనర్, ఆలయ అధికారులు అమ్మవారి చిత్రపటం, తీర్థప్రసాదాలను అందజేశారు. పవన్ కళ్యాణ్ రాకతో ఆలయం సందడి చోటుచేసుకుంది.

## కేతనకొండలో స్వస్త్ నారి - స్వశక్తి అభియాన్





**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 22 (వార్తా ప్రభ ప్రతినిధి ప్రభ):** ప్రధాని నరేంద్ర మోడీ సేవ పక్వాడ్ కార్యక్రమం లో భాగంగా స్వస్త్ నారి – స్వశక్తి అభియాన్ ప్రత్యేక వైద్య శిబిరాన్ని కేతనకొండ పంచాయతీ కార్యాలయంలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ ఇబ్రహీంపట్నం గ్రామీణ మండల అధ్యక్షురాలు పయ్యావుల జయలక్ష్మి, రాము దంపతులు మాట్లాడుతూ కుటుంబాలను స్వశక్తిగా బలోపేతం చేయడమే లక్ష్యంగా ప్రధాని నరేంద్ర మోడీ ఈ పథకాన్ని మహిళలు, పేదల కోసం తీసుకొచ్చారని చెప్పారు. కార్యక్రమంలో బీజేపీ సేవా పక్వాడ్ కన్వీనర్ పయ్యావుల రాము, కో – కన్వీనర్ భాగ్యలక్ష్మి, కల్పన, కూటమి నాయకులు లేపాక్షి రావు, గోపాలరావు, వైద్యాధికారి డాక్టర్ సయ్యద్ ఫర్వీన్, ఏఎన్ఎం శివ పార్వతి, అంగన్ వాడీ టీచర్ బుర్రి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## బాలా త్రిపుర సుందరి దేవిని దర్శించుకున్న మాజీ ఉపరాష్ట్రపతి ఎం. వెంకయ్య నాయుడు



**విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 22 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ ఇంద్రకీలాద్రిపై జరుగుతున్న దసరా శరన్నవరాత్రులలో మొదటి రోజైన సోమవారం బాలా త్రిపుర సుందరి దేవిగా దర్శనమిస్తున్న అమ్మవారిని మాజీ ఉపరాష్ట్రపతి ఎం. వెంకయ్య నాయుడు, ఎమ్మెల్యేలు కామినేని శ్రీనివాస్, సుజనా చౌదరి తో కలిసి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వెంకయ్య నాయుడు మాట్లాడుతూ... అమ్మవారి దర్శనం చేసుకోవడం ఎంతో సంతోషంగా ఉందని చెప్పారు. రాష్ట్ర ప్రజలకు శుభం కలగాలని, వర్షాలు సమృద్ధిగా కురిసి, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. అరాచక శక్తుల నుంచి కాపాడాలని అమ్మవారిని కోరుకున్నట్టు తెలిపారు. రాష్ట్ర ప్రజలందరికీ దసరా నవరాత్రి శుభాకాంక్షలు తెలియజేశారు.

మాజీ ఉపరాష్ట్రపతికి వేద పండితులు ఆశీర్వచనం అందించగా, దేవాదాయ శాఖ కమిషనర్ కె.రామచంద్ర మోహన్, ఈవో శీనా నాయక్ మాజీ రాష్ట్రపతికి, ఎమ్మెల్యేలకు అమ్మ వారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## విధి నిర్వహణలో పోలీసులకు అవసరమైన వస్తు సామాగ్రి వితరణ

**కాళహస్తి సెప్టెంబర్ 22 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ప్రజల రక్షణతో పాటు, శాంతి భద్రతలు పరిరక్షిస్తున్న పోలీసులకు విధి నిర్వహణలో అవసరమైన వస్తు సామాగ్రిని సోమవారం కాళహస్తి యంగ్ ఎంప్లాయిస్ సోషల్ సర్వీస్ సంస్థ నిర్వాహకులు ట్రాఫిక్ పోలీసులకు సామాగ్రి అందజేశారు. పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న యస్ స్వచ్ఛంద సంస్థ వారి విధి నిర్వహణలో అవసరమైన రెయిన్ కోట్స్, 30 లాఠీలను, వీటితో పాటుగా హెల్మెట్స్, రేడియం జాకెట్స్, లైటింగ్ బాటెన్సు పోలీసులకు అందజేయడం జరిగింది.

# అన్న ప్రసాదం.. అమృత తుల్యం

**- ఎంతమంది భక్తులు వచ్చినా ప్రసాదం అందించే ఏర్పాట్లు ఉన్నాయి - జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**





**విజయవాడ, సెప్టెంబర్ 22 :(వార్తా ప్రభ ప్రతినిధి)** అమ్మవారిని దర్శించుకునేందుకు వేలాదిగా తరలివస్తున్న భక్తులకు అన్నప్రసాదం అందించేందుకు చేసిన ఏర్పాట్లను కలెక్టర్ లక్ష్మీశ తనిఖీ చేశారు. అక్కడి ఏర్పాట్లపై కలెక్టర్ లక్ష్మీశ, ఈవో శీనా నాయక్, మునిసిపల్ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ఎం పరిశీలించి భక్తులతో స్వయంగా మాట్లాడి, ఏర్పాట్లపై అభిప్రాయాలు తెలుసుకున్నారు. అన్న ప్రసాదం నాణ్యత గురించి అడిగి తెలుసుకున్నారు. భక్తులతో కలిసి అన్నదాన ప్రసాదం స్వీకరించారు. ఎంతమంది వచ్చినా అన్నప్రసాదం అందించేందుకు ఏర్పాట్లు చేసినట్లు కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. ప్రసాదం స్వీకరించిన భక్తులు సంతృప్తి వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. ఎక్కడైనా ఇబ్బంది ఉంటే క్యూఆర్ కోడ్ స్కానర్ ద్వారా అభిప్రాయాలు తెలియజేయవచ్చన్నారు. భక్తుల అభిప్రాయాల మేరకు ఏ చిన్న ఇబ్బంది ఉన్నా యుద్ధప్రాతిపదికన చక్కదిద్దేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

# వైభవంగా కొండపల్లి విజయ నర్తనం దసరా ఉత్సవాలు ప్రారంభం

**- పవిత్ర సంగమంలో వేద పండితుల మంత్రోచ్ఛరణలతో ప్రత్యేక పూజలు**

**- పది రోజుల పాటు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు**



**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 22 (వార్తా ప్రభ ప్రతినిధి):** పవిత్ర సంగమంలో కొండపల్లి విజయ నర్తనం పేరుతో దసరా ఉత్సవాలు సోమవారం వైభవంగా ప్రారంభమయ్యాయి. ఉత్సవాలను పురస్కరించుకుని ఏర్పాటు చేసిన దుర్గమ్మ మొదటి రోజు బాలా త్రిపుర సుందరి అలంకారంలో దర్శనమిచ్చారు. కొండపల్లి మున్సిపల్ చైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబు, రాధ దంపతులు, మున్సిపల్ ఇన్ చార్జి కమిషనర్ మోష్మీ గనియా, తహసీల్దార్ వై.వెంకటేశ్వర్లు, కౌన్సిలర్లు, మహిళలు పాల్గొని వేద పండితుల మంత్రోచ్ఛరణలతో అమ్మ వారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ చిట్టిబాబు మాట్లాడుతూ ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ సూచనలతో పవిత్ర కార్యాలకు కేంద్రమైన పవిత్ర సంగమం వద్ద మొట్టమొదటి సారి దసరా ఉత్సవాలు వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశామన్నారు. సాంస్కృతిక కళలు, సంప్రదాయ నృత్యాలను ప్రోత్సహించాలని కొండపల్లి విజయ నర్తనం పేరుతో ఒక మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని చెప్పారు. అక్టోబర్ 2 వరకు ప్రతిరోజు ఉదయం, సాయంత్రం అమ్మవారికి పూజా కార్యక్రమాలు నిర్వహిస్తామని, ప్రతిరోజు సాయంత్రం 6 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించనున్నట్లు వివరించారు. ఈ దసరా మహోత్సవాల్లో మైలవరం నియోజకవర్గం, కొండపల్లి పట్టణ ప్రజలు పాల్గొని విజయవంతం చేయడంతో పాటు అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు చనమోలు నారాయణ, ధరణికోట విజయలక్ష్మి, అమ్మాజీ, మైలా మహాలక్ష్మి, గోపాలరావు, పీఏసీఎస్ చైర్మన్ కోయ నెహ్రూ తదితరులు పాల్గొన్నారు.

# దుర్గా అమ్మవారి గుడికి తొలిరోజు విశేషం గా తరలివచ్చిన భక్తజనం

**- రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి**



**విజయవాడ పశ్చిమ, సెప్టెంబర్ 22 :(వార్తా ప్రభ ప్రతినిధి)** దసరా శరన్నవరాత్రుల్ని పురష్కరించుకొని ఇంద్రాకిలాద్రి పై జరుగుతున్న ఉత్సవాలకు భక్తులు విశేషం గా తరలివచ్చారని దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి అన్నారు. సోమవారం జరిగిన కార్యక్రమాలపై ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. పూజా కైంకర్యాలతో ఇంద్రకీలాద్రి దసరా ఉత్సవాలు ప్రారంభమయ్యాయన్నారు. తొలి రోజు సాయంత్రం గం 5.30 లకు 47,418 మంది భక్తులు అమ్మ వారి దర్శనానికి తరలి వచ్చారున్నారు. రాత్రి గం. 11 వరకు అమ్మవారినీ దర్శించుకునే అవకాశం ఉన్నందున ఈ సంఖ్య మరింత పెరిగానున్నదని తెలిపారు. చిన్నారులు తప్పిపోకుండా 3,441 ట్యాగ్ లు చిన్నపిల్లలకు వేశామన్నారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు జరిగిన అన్నదాన కార్యక్రమం లో 14,844 మందికి అన్న ప్రసాదం అందించామన్నారు. ఉత్సావాల నిర్వహణ పై భక్తుల నుంచి ఆన్లైన్ లో ఫీడ్ బ్యాక్ తీసుకున్నామన్నారు. వాటి ద్వారా భక్తులు సంతృప్తి గా ఉన్నట్లు తెలిసిందని, క్యూ లైన్ నిర్వహణ, ఉత్సవ ఏర్పాట్లు, అమ్మవారి దర్శన విధానం లో ఎటువంటి లోపాలు జరగలేదని భక్తుల నుంచి అభిప్రాయం వచ్చిందన్నారు.

**సాయంత్రానికి 22 లక్షలు ఆదాయం** దసరా ఉత్సవాలలో తొలిరోజు సాయంత్ర సమయానికి పలు రకాల సేవల, దర్శన టికెట్ల రూపేణా రూ. 22 లక్షల 72 వేల 214 రూపాయల ఆదాయం వచ్చిందన్నారు. మూడు వందల రూపాయలు టిక్కెట్లు 3వేలు విక్రయం కాగా రూ. 9 లక్షలు, వంద రూపాయల టిక్కెట్లు 3,100 విక్రయం తో రూ.3,10,000, 15 రూపాయల లడ్డులు 10 వేలు విక్రయించగా లక్ష యాభై వేలు, వందరూపాయల లడ్డు బాక్స్ లు 7,700 విక్రయంతో రూ.7,70,000 ఆదాయం వచ్చిందన్నారు. ఇది కాకుండా పరోక్షంగా జరిగిన ప్రత్యేక కుంకుమార్చనలు ద్వారా 38 వేలు రూపాయలు, పరోక్షంగా జరిగిన ప్రత్యేక చండీ హెూమం ద్వారా 4 వేల రూపాయలు, అదేవిధంగా పరోక్ష ప్రత్యేక శ్రీచక్రనవార్చన నిర్వహించుకోవడంతో 30 వేల రూపాయలు, ప్రత్యేక ఖడ్గమాలార్చాన ద్వారా రూ.20,464 కేశఖండన ద్వారా రూ.56, 800 ఆదాయం వచ్చిందని తెలిపారు. ఆయన తో పాటు మార్కాపురం ఎమ్మెల్యే నారాయణ రెడ్డి, దేవాదాయ శాఖ కమీషనర్ రామచంద్ర మోహన్, ఈఓ శీనానాయక్, శ్రీకాళహస్తి ఈఓ తదితరులు పాల్గొన్నారు.

## అత్యంత వైభవంగా ప్రారంభమైన శ్రీశ్రీశ్రీ గంగా-దుర్గా-మారెమ్మ విశ్వేశ్వర స్వామి దేవస్థానం దసరా ఉత్సవాలు



**విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 22 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని చిట్టినగర్ కుండల మార్కెట్ ప్రాంగణంలో ఉన్న శ్రీశ్రీశ్రీ గంగా–దుర్గా–మారెమ్మ విశ్వేశ్వర స్వామి దేవస్థానంలో సోమవారం దసరా ఉత్సవాలు అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. శ్రీ దేవీ ఉపాసకురాలు తమ్మిన రవీనా ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ వేడుకలు నేటినుంచి 11 రోజులు పాటుగా జరుగుతాయని దేవీ ఉపాసకురాలు తమ్మిన రవీనా తెలిపారు. తొలిరోజు ఆశ్వయుజ శుద్ధ పాడ్యమి నాడు సోమవారం అమ్మవారు శ్రీ బాగా త్రిపుర సుందరీ దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. సోమవారం సాయంత్రం 6 గంటల కు అమ్మవారి కి దేవీ ఉపాసకురాలు తమ్మిన రవీనా ఇంటి నుండి పసుపు, కుంకుమ,చీర సారె మేళతాళాలతో అమ్మవారి ఆలయం వద్దకు సంబరాలు చేసుకుంటూ వందలాది మంది భక్తులు ఆలయానికి చేరుకొని సారె సమర్పించారు.

## గ్రామ రెవిన్యూ సహాయకుల ధర్నా.



**మచిలీపట్నం సెప్టెంబర్ 22 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మచిలీపట్నం డివిజన్ పరిధిలో ఉన్న వీఆర్ఏలు సోమవారం ధర్నా చౌక్ నందు ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో వివిధ ప్రాంతాల నుంచి వీఆర్ఏలు పాల్గొన్నారు. వీఆర్ఏల డిమాండ్లను నెరవేర్చాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ఆరు సంవత్సరాలుగా ప్రమోషన్ లేక చాలీచాలని జీతంతో వెళ్లబుచ్చుతున్నామని తెలిపారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 15 నెలలు గడిచినా గ్రామ రెవిన్యూ సహాయకులు సమస్యలు పరిష్కారం చేయలేదన్నారు. గ్రామ రెవిన్యూ సహాయకులు (విఆర్ఎలు) ప్రస్తుతం గౌరవ వేతనం కేవలం రూ 11 వేలు మాత్రమే అందుతుందన్నారు. నిత్యావసర సరుకుల ధరలు పెరిగినా గత ఆరు ఏళ్ళుగా ఎటువంటి జీతభత్యం పెరగకపోవడంతో తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు. కుటుంబాలు జీవనాధారం కోసం కష్టాల్లో ఉన్నాయని తెలిపారు. విఆర్ఎలకు వెంటనే పే స్కేల్ అమలు చేయాలని, అర్హత కలిగిన వారిని విఆర్ఓలు, అటెండర్లు, నైట్ వాచ్‌మెన్లు, రికార్డు అసిస్టెంట్లుగా ప్రమోషన్లు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వీఆర్ఏలను ప్రభుత్వ కార్యాలయాలలో అనేక విధులకు ఉపయోగించుకుంటున్నారని అలాంటి వీఆర్ఏల డిమాండ్లను నెరవేర్చడం లేదని తమ ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ప్రభుత్వం స్పందించి వీఆర్ఏల డిమాండ్లను నెరవేర్చాలని కోరారు.

## దుర్గమ్మ భక్తులను అలరించిన కనక దుర్గా నగర్ లోని కళారాధన



**విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 22 :(వార్తా ప్రభ ప్రతినిధి)** దసరా మహోత్సవములు సందర్బంగా దేవస్థానం ఆధ్వర్యంలో శ్రీ కనకదుర్గ నగర్ లో ఏర్పాటు చేసిన కళావేదిక పై ఆధ్యాత్మిక కళాప్రదర్శనలతో దుర్గమ్మకు కళారాధన జరిగింది. ఉదయం 10 గంటలకు కళా వేదిక వద్ద పూజా కార్యక్రమముల అనంతరం విజయవాడ, పి. ప్రమీల రాణి బృందం భజన సంకీర్తన, దుర్గేష్ నందిని బృందం భక్తి సంగీతం, ఎం. రాంబాబు –కాళీ మాత మహిమలు గురించి హరి కదా గానం జరిగింది. సాయంత్రం నందిని బృందం కూచిపూడి నృత్యం, అపర్ణ బృందం నృత్యం, ముంబై నగరానికి చెందిన వరలక్ష్మి బృందం భక్తి రంజని, సత్య వాణి బృందం భరతనృత్యం, ఆర్. శ్రీనివాస్ బృందం ఆంధ్ర నృత్యం వైభవం గా జరిగాయి. సాయంత్రం జిల్లా కలెక్టర్ లక్ష్మి శ, మునిసిపల్ కమీషనర్ ధ్యానచంద్ర, దేవస్థానం ఈవో శీనా నాయక్ కళావేదిక వద్దకు విచ్చేసి కార్యక్రమములు వీక్షించారు. దేవస్థానం నుండి కళాకారులకు మెమెంటో, సర్టిఫికెట్, ప్రసాదం, రూ. 300/– క్యూ లైన్ ద్వారా దర్శనం ఏర్పాటు జరిగింది. కార్యక్రమముల ఏర్పాట్లును సహాయకార్యనిర్వాహణాధికారి డాక్టర్ గంగాధర్, పర్యవేక్షకులు సునీత తదితరులు పర్యవేక్షించారు.

## బందరులో ప్రారంభమైన దేవి నవరాత్రుల ఉత్సవాలు.



**మచిలీపట్నం సెప్టెంబర్ 22 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మచిలీపట్నం శక్తి గుడి నందు దేవి నవరాత్రుల ఉత్సవాలు సోమవారం ఘనంగా ప్రారంభించారు. దసరా మొదటి రోజు సందర్భంగా ఆలయం భక్తులతో కిటకిటలాడింది. 168 సంవత్సరాల నుండి ఈడేపల్లి శక్తి గుడి నందు అమ్మవారు ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా భక్తులు ఆలయంలో దేవి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి శక్తి పటాలను ఊరేగించారు. దసరా పండగ పురస్కరించుకొని భక్తులు అమ్మవారికి మొక్కుబడులు చెల్లించుకున్నారు. దేవీ నవరాత్రులలో ప్రతిరోజు ఆలయాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించి పూజారులతో ప్రత్యేక పూజలు నిర్వహిస్తారని ఆలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు.

## జిఎస్టి తగ్గింపుతో సామాన్యుడి జీవితాల్లో వెలుగులు నింపారు- ఎమ్మెల్యే కామినేని.

**నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన ఎమ్మెల్యే.**



**కైకలూరు సెప్టెంబర్ 22 (వార్తా ప్రభ)** ఈరోజు ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ అన్యూరెన్స్ కమిటీ చైర్మన్, కైకలూరు నియోజకవర్గ శాసనసభ్యులు డా. కామినేని శ్రీనివాస్ కైకలూరు మండలం, కైకలూరు స్థానిక గాంధీబొమ్మ సెంటర్ నందు జీఎస్టీ తగ్గించినందుకు ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ చిత్ర పటానికి మరియు కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ చిత్ర పటానికి పాలాభిషేకం చేసారు. ఈ సందర్బంగా కామినేని మాట్లాడుతు, ముందుగా ప్రధాని నరేంద్ర మోడీ కి కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రతి సామాన్యుడి జీవితాలల్లో వెలుగులు నింపారు జీఎస్టీ తగ్గింపుతో నిత్యావసరాలు సరుఖులు, ఎలక్ట్రానిక్స్ వస్తువులు, వాహనాలు మొదలగు వాటిపై అన్నింటిమీద ధరలు తగ్గాయి అని తెలిపారు. దసరా సందర్బంగా కేంద్రం దేశమంతటా ఆనంద దాయకం చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనమండలి సభ్యులు కమ్మిలి విఠల్ రావు , ఎన్డీఏ నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# టెర్రస్ గార్డెనింగ్ పై విస్తృతమైన అవగాహన కల్పిస్తున్న విజయవాడ నగరపాలక సంస్థ



**విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 22 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ యం ఆదేశాల మేరకు "స్వచ్ఛోత్సవ్- స్వచత హి సేవ 2025" ఇంటిపైన కూరగాయలు పండించే విధంగా అవగాహన కల్పించే కార్యక్రమం విస్తృతంగా చేపట్టింది. అందులో భాగంగా భారతి నగర్ గురునానక్ కాలనీ చెట్టు నగర్ లో మిద్దపైన రకరకాల కూరగాయలను పండిస్తున్న వారితో అవగాహన కల్పించారు.వన్ ఎర్త్ వన్ లైఫ్ సౌజన్యంతో విజయవాడ నగరపాలక సంస్థ ఈ




అవగాహన కార్యక్రమాన్ని చేపట్టింది. అందులో భాగంగా భారతి నగర్ లో బి నాగలక్ష్మి, గురునానక్ కాలనీ లో యం. ఈశ్వరమ్మ,యు. ఉమా, చిట్టినగర్ లో యం.కమలాకర్ వారు మిద్దె పైన తోటను ఎలా పండిస్తున్నారు, ఎంత చిన్న చోటు ఉన్నప్పటికీ ఎంత ఎక్కువ మొక్కలను పెట్టొచ్చు, వాటి ద్వారా వచ్చే వ్యర్థాలతో సొంతంగా ఇంటిలోనే ఎరువులు ఎలా తయారు చేసుకోవాలి వంటి అంశాలపై ప్రజలకు విజయవాడ నగరపాలక సంస్థ వారి సామాజిక మాధ్యమాలలో వీడియోను ప్రచురితం చేసి విస్తృతంగా అవగాహన కల్పిస్తున్నారు. ఇంటి పైనే కూరగాయలు పండించడం వల్ల ఆరోగ్యకరమైన కూరగాయలను ఆకుకూరలను తినవచ్చని, పర్యావరణ పరిరక్షణ చేయొవచ్చని, వాయు కాలుష్యాన్ని తగ్గించవచ్చని వారు తెలిపారు.

# విమానాశ్రయ నిర్వాసితుల సమస్యలను పరిష్కరించాలి- శాసనసభ్యులు యార్లగడ్డ



**గన్నవరం : సెప్టెంబర్ 22 :(వార్తా ప్రభ ప్రతినిధి)** గన్నవరం విమానాశ్రయ విస్తరణ నిర్వాసితుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ప్రభుత్వ విప్ గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అసెంబ్లీలో కోరారు. శాసనసభ వర్షా కాల సమావేశంలో భాగంగా సోమవారం అసెంబ్లీలో మాట్లాడిన యార్లగడ్డ విమానాశ్రయ విస్తరణ కోసం 2015 వ సంవత్సరం గన్నవరం మండలంలోని దావాజీగూడెం, బుద్ధవరం, అల్లాపురం, అజ్జంపూడి గ్రామాల్లో 835 ఎకరాల భూమిని సేకరించారని భూములు ఇచ్చిన రైతుల సమస్యలు ఇంకా పరిష్కారానికి నోచుకోలేదన్నారు. రైతుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని విన్నవించారు. విమానాశ్రయ విస్తరణలో 423 మంది ఇళ్ళు కోల్పోగా వారిలో 300 మంది పేద ఎస్సీలు ఉన్నారని తెలిపారు. ఇల్లు కోల్పోయిన నిర్వాసితులకు పునరావాసం కోసం ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ద్వారా ఒక్కొక్కరికి ఐదు సెంట్లు భూమిలో ఇళ్ళు నిర్మించి ఇచ్చేందుకు కాలనీ ఏర్పాటు చేశారని ఈ కాలనీలో కనీస వసతులు లేవని, ఇక్కడ మౌలిక వసతుల కల్పనకు రూ.80 కోట్లు కేటాయించాలని కోరారు. అదే విధంగా ఇళ్ళు కోల్పోయిన నిర్వాసితులకు ఒక్కొక్కరికి తొమ్మిది లక్షల పరిహారంగా ఇవ్వాల్సి ఉందని ఇందు నిమిత్తం రూ.59 కోట్లు కేటాయించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. దావాజీగూడెంలో మైక్రో కాల్వ నిర్మాణం కోసం 45 ఇళ్ళు తొలగించారని నిర్వాసితులకు వారికి రూ.50 వేలు చొప్పున అద్దె ఇవ్వాల్సి ఉందన్నారు. విమానాశ్రయానికి భూములు ఇచ్చిన రైతులకు రూ.27 కోట్లు కౌలు బకాయిలు విడుదల చేయాలని యార్లగడ్డ కోరారు. రూ.459 కోట్లతో చేపట్టిన విమానాశ్రయ టెర్మినల్ భవన నిర్మాణం వేగవంతం చేయాలన్నారు. విమానాశ్రయ విస్తరణ కోసం సీతారామచంద్రస్వామి ఆలయం, వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయాల భూములు 4.30 ఎకరాలు సేకరించారని ఆ భూములకు రాజధానిలో భూముల కేటాయించాలని అసెంబ్లీలో యార్లగడ్డ కోరారు.

# సంగీత కళాశాలలో అబ్బురపరిచిన కూచిపూడి నృత్య కార్యక్రమం



**విజయవాడ, సెప్టెంబర్ 22 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ ఉత్సవ కార్యక్రమాల్లో భాగంగా మొదటిరోజు శ్రీ ఘంటసాల వెంకటేశ్వరావు సంగీత కళాశాలలో సోమవారం సాయంత్రం 6 గంటలకు కూచిపూడి నృత్య కార్యక్రమం కన్నుల పండువుగా సాగింది. ఈ కార్యక్రమంలో కూచిపూడి నాట్యాచార్య చింతా వెంకట శివ రామ కృష్ణ కుమార్ వారి శిష్య బృందం చే కూచిపూడి నృత్య రవళి కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో కూచిపూడి నృత్య కళాకారులు చంద్రిక, సుప్రియ, యశస్వినీ, భార్గవి, చార్విశ్రీ, తుషార వెన్నెల, నిత్య లు ప్రదర్శించిన గణేష్ స్తుతి, గరుడ గమన,కృష్ణం కలయసఖి, శ్రీ శారదాంబ, ఓం శర్వాణి కూచిపూడి నృత్యాలు ఆద్యంతం ప్రేక్షకులను కనువిందు చేసింది.

# రూ. 50 వేల కోట్ల విలువైన భూమిని కాపాడాం

- 923 ఎకరాల ప్రభుత్వ భూమిని రక్షించాం
- ప్రకృతి పరిరక్షణకు పెద్ద పీట వేస్తున్నాం
- భవిష్యత్ తరాలకు బహుమతి ఇస్తున్నాం
- వరద భయం లేని నగరమే హైడ్రా లక్ష్యం
- హైడ్రా ప్రెస్ మీట్‌లో కమిషనర్ ఏవీ రంగనాథ్ వెల్లడి



**హైదరాబాద్,సెప్టెంబర్ 22 :(వార్తా ప్రభ ప్రతినిధి)**భారీ వర్షాలు ఒక వైపు.. కబ్జాల తొలగింపు మరో వైపు.. ఇలా మల్టీ టాస్కుతో హైడ్రా పని చేస్తోందని కమిషనర్ ఏవీ రంగనాథ్ తెలిపారు. హైడ్రా ఏర్పడిన నాటి నుంచి ఇప్పటి వరకూ రూ. 50 వేల కోట్ల విలువైన 923.14 ఎకరాల ప్రభుత్వ భూమిని కాపాడామన్నారు. ఇలా చెరువులు, కాలువల్లో ఆక్రమణలను తొలగించి.. ప్రకృతిని పరిరక్షించడం ద్వారా నగరానికి మంచి భవిష్యత్తును ఇవ్వడమే లక్ష్యంగా పని చేస్తున్నామన్నారు. హైడ్రా కార్యకలాపాలను వివరించేందుకు సోమవారం ఏర్పాటు చేసిన ప్రెస్‌మీట్‌లో హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ విలేకరులతో మాట్లాడారు. ఇప్పుడు హైడ్రా చర్యలన్నీ భవిష్యత్ తరాలకు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. హైడ్రా పట్ల నగర ప్రజలందరికి మంచి అభిప్రాయం ఉందని.. ఒకరిద్దరు విమర్శించినా భవిష్యత్తులో వాళ్లు కూడా మెచ్చుకుంటారని అన్నారు. తన సర్వీసులో విమర్శలు కొత్త కాదని.. తర్వాత రియలైజ్ అయిన ఘటనలున్నాయన్నారు. ఉదాహరణ 2007వ సంవత్సరం విజయవాడలో జరిగిన అయేషామీరా హత్య కేసులో నిందితుడిగా సత్యంబాబును గుర్తించడంతో పాటు.. నల్గొండ జిల్లాలో జరిగిన ప్రణయ్ పరువు హత్య కేసులో నిందితులకు శిక్ష పడేలా చేసిన దర్యాప్తులే ఇందుకు నిదర్శనమన్నారు. ఇప్పుడు హైడ్రా చర్యలు కాస్త కఠినంగా అనిపించినా.. నగర భవిష్యత్తు బాగుండాలంటే తప్పవని పేర్కొన్నారు. గొలుసుకట్టు చెరువులను, కాలువలను, ప్రభుత్వ భూములను కాపాడుకోలేకపోతే.. పర్యావరణం దెబ్బతింటుందని హెచ్చరించారు.

**923.14 ఎకరాల ప్రభుత్వ భూమిని కాపాడాం..** ఔటర్ రింగు రోడ్డు పరిధిలో 923.14 ఎకరాల ప్రభుత్వ భూమిని కాపాడినట్టు హైడ్రాకమిషనర్ ఏవీ రంగనాథ్ చెప్పారు. దీని విలువ రూ. 50 వేల కోట్ల వరకూ ఉంటుందని అంచనా. ఈ నెల 21న గాజుల రామారం, ప్రగతినగర్ మధ్యన 317 ఎకరాల ప్రభుత్వ భూమిని కాపాడాం. రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్‌కు చెందిన ఈ భూమి కబ్జాలకు గురౌతుంటే.. స్థానికుల ఫిర్యాదుమేరకు విచారణ జరిపి.. ఆదివారం నాడు కబ్జాలనుతొలగించాం. ప్రగతినగర్‌వైపు బడాబాబులు కబ్జాలుంటే.. పదుల ఎకరాల్లో వెంచర్లను తొలగించి ప్రభుత్వ భూమిని కాపాడాం. ఇలా ఇప్పటి వరకూ 581 ఆక్రమణలను తొలగించాం. ఇందులో బడాబాబుల కబ్జాలే ఎక్కువగా ఉన్నాయి. గండిపేటలో ప్రముఖ రాజకీయనాయకుల రిసార్టులు, ప్లే ఏరియాలు తొలగించాం. మూసీ నది ప్రవాహంపై ప్రభావం పడే విధంగా ఉన్న ఆక్రమణలు భారీ మొత్తంలో తొలగించాం. ఇందులో ప్రభుత్వ భూములు 424 ఎకరాలు కాగా.. నాలాలు, రహదారులు, పార్కులు, చెరువులు, అనుమతులు లేని నిర్మాణాలు వెలిసిన చోట తొలగించిన ఆక్రమణలు కలిపితే మొత్తం 923.14 ఎకరాల భూమిని కాపాడామని చెప్పారు.

# ఘనంగా ప్రారంభమైన రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ శతజయంతి వేడుకలు




**శేరిలింగంపల్లి,సెప్టెంబర్ 22 (వార్తాప్రభ)** :రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్(ఆర్.ఎస్.ఎస్) ఆవిర్భవించి 100 వసంతాలు పూర్తయిన సందర్భంగా శేరిలింగంపల్లి నగర్,ప్రశాంత్ నగర్ బస్తీలో శతజయంతి వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి.ఈ నేపథ్యంలో ఆదివారం విజయదశమి ఉత్సవం కన్నుల పండువగా జరిగింది.ఈ కార్యక్రమంలో సాహితీ విద్యాసంస్థల చైర్మన్ డిబి రావు



ముఖ్యఅతిధిగా,వనవాని కళ్యాణాశ్రమం ప్రాంత సహ కోశాధికారి తాడేపల్లి హనుమత్ ప్రసాద్ ముఖ్య వక్త గా వ్యవహరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశం ఎన్నో దాడులను ఎదుర్కొని తట్టుకొని నిలబడగలిగిందని అన్నారు.స్వాతంత్రోద్యమ సమయంలో మనమంతా ఒక్కటిగా కలిసి పోరాటం చేసేలా సమిష్టి భావన పెంపొందించాలనే ఉద్దేశంతో 1925 లో డాక్టర్ హెడ్గేవార్ రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ స్థాపించారని అన్నారు.నాటి నుండి నేటి వరకు ఎన్నో ఆటుపోట్లను,పరీక్షలను ఎదుర్కొని ఆర్ఎస్ఎస్ శత వసంతాలను పూర్తి చేసుకున్నదని అన్నారు.ఎక్కడ ప్రకృతి విపత్తులు సంబంవించినా మొదట సేవలో నిమగ్నమయ్యేది స్వయం సేవకులేనని అన్నారు. నాటి దివిసీమ ఉప్పెన ఐనా..నిన్న మొన్నటి కరోనా విపత్కర పరిస్థితులైనా..సంఘ కార్యకర్తలు సేవా కార్యక్రమాల్లో బాధ్యతగా వ్యవహరించారన్నారు.శక్తి సహితమే శివం శివం..శక్తి రహితమే శవం శవం..కాబట్టి అందరూ సంఘటితమై ఉండాలన్నారు.అందుకోసం ఐదు అంశాలపై సూచించారు.కుటుంబ విలువలు కాపాడాలి.స్వదేశీ వస్తువులను వాడాలి.పర్యావరణ పరిరక్షణ.పౌర విధులకు కట్టుబడటం.సామాజిక సమరసత అంటే అంటరానితనాన్ని పూర్తిగా నిర్మూలించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.ఉత్సవంలో భాగంగా మొదట ఆయుధ పూజ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో దాదాపు 100 మంది గణ వేష ధారి స్వయం సేవకులతో పాటు ఆదర్శనగర్ కాలనీవాసులు,మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నాగారం మున్సిపాలిటీ లో వరద ముంపు సమస్యపై మహిళల రాస్తారోకో

## 22 కాలనీల మహిళలు రోడ్డెక్కి నిరసన



**కీసర,నాగారం, సెప్టెంబర్ 22:(వార్తా ప్రభ)**నాగారం మున్సిపాలిటీ పరిధిలోని 22 కాలనీల ప్రజలు వరద ముంపు సమస్యతో తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు. ప్రతి వర్షాకాలంలో తమ నివాస ప్రాంతాలు నీట మునిగిపోతుండటంతో, బహిరంగ రహదారులు కాలువలుగా మారుతున్నాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఈ నేపథ్యంలో, సోమవారం ఉదయం పెద్ద సంఖ్యలో మహిళలు కలిసి నాగారం మెయిన్ రోడ్డుపై రాస్తారోకో నిర్వహించారు. మురికి నీటికి శాశ్వత పరిష్కారంగా మెయిన్ రోడ్డు వెంబడి పక్కా మురికి కాల్వ నిర్మించాలని డిమాండ్ చేశారు.ఈ రాస్తారోకోలో బీఎంఆర్ కాలనీ, సాయి రత్న కాలనీ, ఎస్ఎల్ఎన్ కాలనీ, తివారి ఎంక్లేవ్, అరవింద నగర్ కాలనీ, మనీ ఎంక్లేవ్, వీఆర్ నగర్ కాలనీ, సాయి సంజీవ్ నగర్, బిపిసి, బీబీసీ కాలనీ తదితర కాలనీల మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.ఈ ప్రాంతాల్లో వరదనీరు ఇళ్లలోకి ప్రవేశించడం, రోడ్లు గుంతలు కావడం వంటి సమస్యలు కొన్ని ఏళ్లుగా కొనసాగుతున్నాయని, మున్సిపాలిటీ అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా ఎలాంటి చర్యలు తీసుకోలేదని వారు ఆరోపించారు.ప్రముఖ నినాదాలతో రోడ్డుపై దిగి తమ నిరసన వ్యక్తం చేసిన మహిళలు, అధికారుల నిర్లక్ష్యం వల్ల తమ పిల్లలు స్కూళ్లకు వెళ్లలేకపోతున్నారని, వృద్ధులు బయటకు రావలేని పరిస్థితి ఏర్పడిందని వివరించారుఆ తరువాత పోలీసులు వచ్చి మహిళలతో మాట్లాడి రాస్తారోకోను ముగింపునకు తీసుకువచ్చారు. సమస్యపై తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవాలని మహిళలు మున్సిపల్ అధికారులను డిమాండ్ చేస్తున్నారు.ఈ కార్యక్రమంలోనాగారం మున్సిపాలిటీ కాలనీల మహిళలుమరియు ప్రజలు పాల్గొన్నారు...

# ఆటో వాలాకు అండగా వీహెచ్ఆర్!!

- మూడు చక్రాలను పరిగెత్తిస్తున్న హృదయ స్పందన
- పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందజేత
- రామగుండం గడ్డపై హరీష్ రెడ్డి సమాజ సేవ



**పెద్దపల్లి/ గోదావరిఖని: సెప్టెంబర్ 22 (వార్తాప్రభ ప్రతినిధి)**ఆటో వాలాకు అండగా నిలిచినది వ్యాళ్ల హరీష్ రెడ్డి (వీహెచ్ఆర్) ఫౌండేషన్. రామగుండం నియోజకవర్గం పరిధిలోని 43వ డివిజన్ ప్రాంతానికి చెందిన నిరుపేద ఆటో డ్రైవర్ చిగురు మధు కుటుంబానికి పదివేల రూపాయల ఆర్థిక సాయం చేశారు ఆ సంస్థ చైర్మన్ హరీష్ రెడ్డి. మూడు చక్రాలను పరిగెత్తిస్తున్న వీహెచ్ఆర్ హృదయ స్పందనకు పలువురు ప్రశంసలు తెలుపుతున్నారు. ఆర్థిక సహాయం అనంతరం హరీష్ రెడ్డి మాట్లాడుతూ...... అమెరికాలో ఉన్నా , పుట్టిన ఊరులో ఉన్నా ప్రజలకు సేవ చేయడమే, ఆర్థిక చేయూత అందించడమే వి.హెచ్.ఆర్. ఫౌండేషన్ ప్రధాన లక్ష్యం, ఉద్దేశం అని తెలిపారు. రికార్డితే గాని డొక్కాడని కుటుంబాలకు లక్షలాది రూపాయల ఆర్థిక సహాయం చేస్తూ ఆ కుటుంబాలకు సహకారం అందిస్తున్న విహెచ్ఆర్ సేవలను హరీష్ రెడ్డి మానవతా దృక్పథాన్ని ఈ సందర్భంగా పలువురు కొనియాడుతున్నారు. ఈ కార్యక్రమంలో జాహిద్ పాషా , అలీ, రాము, సాయి, వంశీకృష్ణ, మహిపాల్, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మహారాజా శ్రీ అగ్రసేన్ జయంతి వేడుకలు

## హాజరైన సీఎం రేవంత్ రెడ్డి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క



**హైదరాబాద్ : సెప్టెంబర్ 22 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మహారాజా శ్రీ అగ్రసేన్ జయంతి 5149వ వేడుకల్లో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు, గిరీష్ సంఘీ, తెలంగాణ అగర్వాల్ సమాజ్ అధ్యక్షుడు అనిరుధ్ గుప్తా తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మహారాజా శ్రీ అగ్రసేన్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సమాజహితానికి, సమానత్వానికి కష్టపడిన మహారాజా అగ్రసేన్ ఆలోచనలను స్మరించుకుంటూ, సామాజిక న్యాయం, సహజీవన సౌహార్ద్రం కోసం కృషి చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పేర్కొన్నారు. అగ్రసేన్ మహారాజు చూపిన మార్గం దేశ అభివృద్ధి, సౌభ్రాతృత్వం, మనస్ఫూర్తి సమానత్వానికి మార్గదర్శకం అని డిప్యూటీ సీఎం అన్నారు.శ్రీ అగ్రసేన్ మహారాజ్ జయంతి సందర్భంగా బంజారాహిల్స్ రోడ్ నెం.12 లోని ఆ మహనీయుడి విగ్రహానికి పుష్పాంజలి ఘటించిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్క తో పాటు,అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, హైదరాబాద్ మేయర్ గద్వాల విజయలక్ష్మి, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి,ఎంఎల్ ఏ దానం నాగేందర్ పాల్గొన్నారు.

# నకిలీ వైద్యులతో గ్రామీణ ప్రజలకు పెరుగుతున్న ముప్పు

**(సి.హెచ్.ప్రతాప్)**

తెలుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, తెలంగాణలలో అమాయక ప్రజలు, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లోనివారు నకిలీ వైద్యులు, క్విక్స్ చేతిలో మోసపోతున్నారు. సరైన విద్యార్హతలు, శిక్షణ లేని ఈ వ్యక్తులు వైద్యం చేస్తూ ప్రజల ఆరోగ్యాన్ని తీవ్ర ప్రమాదంలోకి నెడుతున్నారు. ప్రజలలో విస్తృతమైన అవగాహన కల్పించాల్సిన ఆవశ్యకతను ఈ సమస్య స్పష్టం చేస్తుంది. నకిలీ వైద్యులు అంటే మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా లేదా ఇతర గుర్తింపు పొందిన వైద్య సంస్థల నుండి ఎలాంటి అధికారిక ధ్రువపత్రాలు, డిగ్రీలు లేకుండా వైద్యం చేసే వ్యక్తులు. వీరు సాధారణంగా తప్పుడు డిగ్రీలను ప్రదర్శించడం లేదా గ్రామీణ ప్రాంతాల్లో 'డాక్టర్' అని పిలిపించుకోవడం ద్వారా ప్రజలను నమ్మిస్తుంటారు. వీరికి సరైన వైద్య పరిజ్ఞానం ఉండదు. రోగ నిర్ధారణ, చికిత్స, మందుల వాడకం గురించి ప్రాథమిక అవగాహన కూడా ఉండదు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు, అవగాహన లేకపోవడం, ఆర్థిక ఇబ్బందులు, ప్రభుత్వ ఆసుపత్రులు దూరంగా ఉండటం వంటి కారణాల వల్ల నకిలీ వైద్యుల వద్దకు వెళ్తున్నారు. ఈ నకిలీ వైద్యులు తరచుగా గ్రామంలోనే అందుబాటులో ఉండటం, తక్కువ ఫీజులు వసూలు చేయడం వల్ల వారు ప్రజలకు సులువుగా చేరువ అవుతారు. అయితే, ఈ సులువు చికిత్సకు భారీ మూల్యం చెల్లించాల్సి వస్తుంది.నకిలీ వైద్యుల చికిత్స వల్ల కలిగే నష్టాలు అపారమైనవి. వీరు రోగాన్ని సరిగ్గా గుర్తించలేకపోవడంతో తప్పుడు మందులు ఇస్తారు. దీనివల్ల అసలు రోగం తీవ్రమై, పరిస్థితి విషమించవచ్చు. చాలామంది నకిలీ వైద్యులు అన్ని రోగాలకూ యాంటీబయాటిక్స్ ఇస్తారు. దీనివల్ల రోగులలో యాంటీబయాటిక్ రెసిస్టెన్స్ పెరుగుతుంది. దీనివల్ల భవిష్యత్తులో నిజమైన వ్యాధికి సరైన మందులు పనిచేయవు. సరైన చికిత్స ఆలస్యం కావడం వల్ల ప్రాణాలకు ప్రమాదం ఏర్పడుతుంది. నకిలీ వైద్యుడి వద్ద విలువైన సమయం వృథా చేసి, పరిస్థితి ముదిరిన తర్వాత ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్తే, అప్పటికే చేయగలిగేదేమీ ఉండకపోవచ్చు. కొందరు నకిలీ వైద్యులు చిన్నపాటి శస్త్రచికిత్సలు, డెలివరీలు చేయడానికి ప్రయత్నిస్తారు. ఇవి తరచుగా ఇన్‌ఫెక్షన్లు, అధిక రక్తస్రావం వంటి తీవ్ర సమస్యలకు దారితీసి ప్రాణాలను హరిస్తాయి. నకిలీ వైద్యులు తప్పుడు మందులు, గడువు ముగిసిన మందులు ఇవ్వడం వల్ల రోగుల ఆరోగ్యం మరింత క్షీణిస్తుంది. అనవసరమైన, హానికరమైన రసాయనాలను వాడటం వల్ల కాలేయం, కిడ్నీలు దెబ్బతినవచ్చు.ఈ సమస్యకు పరిష్కారం కేవలం చట్టపరమైన చర్యలు మాత్రమే కాదు, ప్రజలలో విస్తృతమైన అవగాహన కల్పించడం కూడా చాలా ముఖ్యం. ప్రజలు వైద్యుడి డిగ్రీలు, రిజిస్ట్రేషన్ నెంబర్లను సరిచూసుకోవాలి. ప్రభుత్వ ఆసుపత్రులలో వైద్యుల వివరాలు గోడలపై ప్రదర్శిస్తారు. ప్రైవేట్ క్లినిక్‌లలో కూడా ఈ వివరాలు అడిగి తెలుసుకోవాలి. ప్రభుత్వ వైద్య సేవలు ఉచితంగా లేదా తక్కువ ఖర్చుతో అందుబాటులో ఉన్నాయని ప్రజలకు తెలియజేయాలి. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు నుండి జిల్లా ఆసుపత్రుల వరకు ఉన్న నెట్‌వర్క్‌ను ప్రజలు ఉపయోగించుకోవాలి. వాట్సాప్, ఫేస్‌బుక్ వంటి సామాజిక మాధ్యమాల ద్వారా నకిలీ వైద్యుల మోసాలపై విస్తృతమైన ప్రచారం కల్పించాలి. ఉదాహరణలకు, నకిలీ వైద్యుల చికిత్సల వల్ల కలిగిన దుష్ప్రభావాలను కథనాల రూపంలో పంచుకోవాలి. గ్రామ పంచాయతీలు, స్థానిక నాయకులు, ఆశా కార్యకర్తలు ఈ విషయంపై ప్రజలకు అవగాహన కల్పించడంలో కీలక పాత్ర పోషించాలి. నకిలీ వైద్యులను ప్రోత్సహించకుండా, ప్రజలు వారి వద్దకు వెళ్లకుండా నిరుత్సాహపరచాలి. మొత్తానికి, నకిలీ వైద్యులు, క్విక్స్ అనే సమస్య కేవలం ఆరోగ్యానికి సంబంధించినది కాదు, సామాజిక, ఆర్థిక సమస్య కూడా. ఈ సమస్యను ఎదుర్కొనేందుకు ప్రభుత్వ యంత్రాంగం, వైద్యులు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజలు అందరూ కలిసికట్టుగా కృషి చేయాలి. అవగాహన కల్పన ద్వారా మాత్రమే ఈ ప్రమాదం నుండి ప్రజలను రక్షించగలం.

## సుష్మా గౌడ్ 23వ వర్ధంతి సందర్భంగా సుష్మా గౌడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో

# వివిధ ప్రాంతం లో 430మంది పేద మహిళలు కు చీరలు పంపిణి.



**గుంటూరు టౌన్ సెప్టెంబర్ 22 :(వార్తా ప్రభ ప్రతినిధి)**సుష్మ గౌడ్ 23వ వర్ధంతి సందర్భంగా ఫౌండేషన్ అధ్యక్షులు జల్లెడ శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షతన వడ్లముడి గ్రామం మరియు గుంటూరు వివిధ ప్రాంతం లో 430మంది పేద మహిళలు కు చీరలు పంపిణి చేశారు. ఈ కార్యక్రమం నందు ట్రస్ట్ కార్యదర్శి జల్లెడ ఓంకారం ఉపాధ్యక్షులు నాగ వెంకట్ శివ ప్రసాద్ గౌడ్.కోశాధికారి జల్లెడ జయ సుస్మిత రావు గౌడ్ ప్రధాన కార్యదర్శి జల్లెడ సుష్మారావు గౌడ్. సహా కార్యదర్శి హరిత గౌడ్ పాల్గొన్నారు. ముఖ్య అధితులు గా రాష్ట్ర గౌడ సంగం అధ్యక్షులు వాకా రాంగోపాల్ గౌడ్ గీత బంధుసేవట్రస్ట్ అధ్యక్షులు వీరంకి రంగారావు .రాష్ట్ర గౌడ సంఘ ప్రధాన కార్యదర్శి వేముల వెంకటాచలం. కౌండిన్య ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ఫౌండర్ ఉపాధ్యక్షులు పామర్తి సాంబశివరావు. గౌడ ప్రభ ఎడిటర్ తాత సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

# అర్జీలను స్వీకరించిన అదనపు కలెక్టర్

## -ప్రజావాణి లో 82 దరఖాస్తులు

**అదిలాబాద్ సెప్టెంబర్ 22 (వార్తా ప్రభ ప్రతినిధి)**ప్రజావాణి సందర్భంగా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ప్రజా ఫిర్యాదుల విభాగానికి వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఆర్జిదారులు వారి సమస్యల పరిష్కారానికి అదనపు కలెక్టర్ శ్యామలాదేవి కి అర్జీలను సమర్పించారు.ఈ సందర్భంగా ఆయా వివిధ శాఖలకు సంబంధించిన అర్జీలను అధికారులకు అందిస్తూ తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు.ఈ సందర్భంగా 82 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు.ఈ గ్రీవెన్స్ లో ఆయా శాఖల జిల్లా అధికారులు,రెవెన్యు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆప్కో పండగ బొనాంజా

● చేనేత వస్త్రాల కొనుగోలుపై 40 శాతం డిస్కౌంట్ ● దసరా, దీపావళి నేపథ్యంలో భారీ డిస్కౌంట్ ● అన్ని షోరూమ్ ల్లోనూ డిస్కౌంట్ విక్రయాలు ● ఆప్కో ఆఫర్ తో నేతన్నలకు, వినియోగదారులకు మేలు : మంత్రి సవిత



**అమరావతి,సెప్టెంబరు 22 (వార్తాప్రభ) :** దసరా, దీపావళి నేపథ్యంలో ఆప్కో భారీ డిస్కౌంట్ ప్రకటించింది. పండగలను తెలుగుదనం ఉట్టిపట్టేలా జరుపుకోడానికి చేనేత వస్త్రాల కొనుగోలుపై 40 శాతం డిస్కౌంట్ అందజేయాలని నిర్ణయించింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి చేనేత పరిశ్రమ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించింది. ఒకవైపు నేతన్నలకు సంక్షేమ పథకాలను అమలు చేస్తూనే మరో వైపు చేనేత వస్త్రాల అమ్మకాలపై ప్రత్యేక దృష్టి సారించింది. ఇందుకోసం రాష్ట్ర, జాతీయ స్థాయిలో చేనేత ఎగ్జిబిషన్లు నిర్వహిస్తోంది. అదే సమయంలో చేనేత దుస్తుల వినియోగంలో పెరిగేలా భారీ డిస్కౌంట్లు అందజేయడంతో పాటు ఈ కామర్స్ లో అమ్మకాలకు పెట్టింది. నేరుగా వినియోగదారుల ఇళ్లకు చేనేత దుస్తులను డోర్ డెలివరీ చేస్తోంది. ఈ నేపథ్యంలో దసరా, దీపావళి పండగలను దృష్టిలో పెట్టుకుని చేనేత దుస్తుల కొనుగోలుపై 40 శాతం డిస్కౌంట్ అందజేయాలని రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత ఆదేశాలతో ఆప్కో నిర్ణయించింది. రాష్ట్రంతో పాటు జాతీయ స్థాయిలో 92 ఆప్కో షో రూమ్ లున్నాయి. ఈ షో రూమ్ ల్లో కొనుగోలు చేసే చేనేత వస్త్రాలపై 40 శాతం మేర భారీ డిస్కౌంట్ అందజేయనున్నారు. ఇంటిల్లపాది చేనేత దుస్తులు ధరించి, దసరా, దీపావళి పండగలు తెలుగింటి సంప్రదాయంలో ఘనంగా నిర్వహించుకోడానికి ఈ భారీ డిస్కౌంట్ దోహదపడడం ఖాయమని ప్రభుత్వం భావిస్తోంది.

**డిస్కౌంట్ తో సంప్రదాయ రీతిలో పండగ చేస్కుందాం...** దసరా, దీపావళి పండగ నేపథ్యంలో ఆప్కో షో రూమ్ ల్లో చేనేత వస్త్రాల కొనుగోలుపై 40 శాతం డిస్కౌంట్ ఇవ్వనున్నట్లు రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత వెల్లడించారు. ఈ మేరకు సోమవారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. చేనేత వస్త్రాలపై 40 శాతం డిస్కౌంట్ తో వినియోదారులకు ఆర్థికంగా ఎంతో మేలు కలుగుతుందన్నారు. అదే సమయంలో చేనేత దుస్తుల అమ్మకంతో నేతన్నలకు కూడా ఆర్థిక భరోసా లభిస్తుందన్నారు. దసరా, దీపావళి పండగలను దృష్టిలో పెట్టుకుని వినియోగదారులు, చేనేతల కుటుంబాల్లో ఆనందాలు నింపడమే లక్ష్యంగా 40 శాతం డిస్కౌంట్ అందజేస్తున్నట్లు తెలిపారు. చేనేత వస్త్రాలు తెలుగింటి సంప్రదాయానికి నిలువెత్తు ప్రతిబింబమన్నారు. ఇంటిల్లపాది చేనేత దుస్తులు ధరించి నేతన్నలకు అండగా నిలుద్దామని, దసరా, దీపావళి పండగలను సంతోషంగా జరుపుకుందామని మంత్రి సవిత ఆ ప్రకటనలో పిలుపునిచ్చారు.

## ధనలక్ష్మి సంస్కరణ సందర్భంగా భారీ అన్నదానం

● తల్లిదండ్రుల పేరిట 4 లక్ష రూపాయలు విలువగల ఉచిత అంబులెన్స్ ఏర్పాటు



**నందిగామ,సెప్టెంబరు 22 (వార్తాప్రభ) :** సోమవారం కపిలవాయి ధనలక్ష్మి సంస్కరణను పురస్కరించుకొని ఆర్యవైశ్య ప్రముఖులు పారేపల్లి సాయిబాబా ఆధ్వర్యంలో ఆమె భర్త మల్లికార్జునరావు, కుమారులు తరుణ్ కుమార్, గంగాధర్(యు కె)లు స్థానిక గాంధీ సెంటలో భారీ అన్నదానం చేపట్టారు. ఈ సందర్భంగా కపిలవాయి గంగాధర్ (గంగు) మాట్లాడుతూ తన తల్లి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ 700 మంది పేదలకు అన్నదానం చేయడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా తన తల్లిదండ్రుల పేరిట నాలుగు లక్షల రూపాయల విలువగల ఉచిత అంబులెన్స్ను ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కపిలవాయి జగన్ మోహన్ రావు, రాఘవేంద్ర తదితరులు పాల్గొని ధనలక్ష్మి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

## ఉచిత మెంటల్ ఎబిలిటీ క్లాస్



**విజయవాడ ,సెప్టెంబరు 22 (వార్తాప్రభ) :** సెప్టెంబర్ 22 నుంచి ఠాగూర్ గ్రంథాలయము నందు ఉచిత మెంటల్ ఎబిలిటీ క్లాస్ ప్రారంభమయ్యాయి. విద్యా దర్శని ఐఏఎస్ అకాడమీ నుంచి లెక్చరర్ ఏ ప్రశాంతి చే కేంద్ర రాష్ట్ర ల అన్ని పోటీ పరీక్షలకు ప్రిపేర్ అయ్యే విద్యార్థులకు ఉపయోగపడుతుందని గ్రంథాలయ అధికారి కే రమాదేవి తెలియజేశారు. ఈ అవకాశాన్ని కోచింగ్ సెంటర్లకు వెళ్లి ఫీజు కట్టి చదువుకోలేని విద్యార్థులు మరియు నిరుద్యోగ యువత ఉపయోగించుకోవలసినదిగా గ్రంథాలయ అధికారిని కే రమాదేవి కోరుతున్నారు. ఈ క్లాసు ప్రతిరోజు మధ్యాహ్నం 2 గంటల నుంచి 3.30 నిమిషం ల వరకు జరుగును. కావున విద్యార్థులు, కాలేజీ స్టూడెంట్స్ ఈ అవకాశాన్ని సద్వినియోగపర్చుకోవాల్సినదిగా గ్రంథాలయ అధికారిని కోరారు.

## ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం రెక్టర్‌గా ఆచార్య రామినేని శివరామ ప్రసాద్



**అమరావతి,సెప్టెంబరు 22 (వార్తాప్రభ) :** ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఉపకులపతి ఉత్తర్వుల మేరకు వాణిజ్య, వ్యాపార నిర్వహణ విభాగాధిపతి, డీన్ ఆచార్య రామినేని శివరామ ప్రసాద్‌ను విశ్వవిద్యాలయం రెక్టర్‌గా నియమించారు. విశ్వవిద్యాలయ చట్టంలోని 15వ అధికరణం ప్రకారం ఈ నియామకం అమల్లోకి వచ్చింది. ఉత్తర్వులు సెప్టెంబర్ 22 నుండి అమలులోకి వచ్చాయి. మూడు దశాబ్దాలుగా ఆచార్య శివరామ ప్రసాద్ విశ్వవిద్యాలయానికి సేవలందిస్తున్నారు. వాణిజ్యం, మేనేజ్మెంట్ రంగాలలో ఆయనకు విశిష్టమైన ప్రతిభ ఉంది. పాఠ్యాంశాల రూపకల్పన, పరిశోధన ప్రోత్సాహం, పరిశ్రమ–విశ్వవిద్యాలయ సంబంధాల బలోపేతంలో ఆయన కీలక పాత్ర పోషించారు. అనేక మంది పరిశోధక విద్యార్థులకు మార్గనిర్దేశం చేసి, జాతీయ, అంతర్జాతీయ పత్రికల్లో పరిశోధనా వ్యాసాలు ప్రచురించారు. డీన్‌గా వ్యవహరించిన సమయంలో విశ్వవిద్యాలయ శ్రేణులను మెరుగు పరిచేలా విద్యా ప్రమాణాలను తీర్చిదిద్దారు. పరిశోధనల ద్వారా సామాజిక సమస్యల పరిష్కారానికి దోహదం అయ్యేలా కృషి చేశారు. విద్యార్థుల కోసం కొత్త అవకాశాలు, శిక్షణా కార్యక్రమాలను ప్రారంభించి, పరిశ్రమలతో సన్నిహిత సంబంధాలు ఏర్పరచారు. రెక్టర్‌గా ఆయన నియామకం విశ్వవిద్యాలయానికి మరింత బలాన్ని అందిస్తుందని అధికారులు భావిస్తున్నారు. విద్యా ప్రమాణాల పెంపు, పరిశోధన విస్తరణ, పరిపాలనా వ్యవస్థల్లో పారదర్శకత ఆయన నాయకత్వంలో మరింత బలపడతాయని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఆచార్య శివరామ ప్రసాద్ నియామకాన్ని విశ్వవిద్యాలయ అధ్యాపకులు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. ఆయన విద్యా నైపుణ్యం, పరిపాలనా అనుభవం విశ్వవిద్యాలయ అభివృద్ధికి ఎంతో దోహదం చేస్తుందని అభిప్రాయపడ్డారు.

## మన హై స్కూల్ మన దేవాలయం 1981 -82 పదవ తరగతి పూర్వ విద్యార్థులు 2,11,600 వితరణ




**విస్సన్నపేట,సెప్టెంబరు 22 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలో ల్యాండ్ లార్డ్ కావలి శంకరరావు కుటుంబీకులు సహృదయంతో 1949 వ సంవత్సరంలో జిల్లా పరిషత్ హై స్కూలు ఏర్పాటుకు నాలుగు ఎకరాల స్థలాన్ని ఇవ్వటం జరిగిందని ఆనాడు దాతల సహాయ సహకారాలతో అభివృద్ధి కమిటీ ఆ రోజులలో జల పరిషత్ హైస్కూల్ ను నిర్మించారని నిర్వాహకులు తెలియజేశారు. మందికైనా మేలైన ముడి వస్తువులతో సున్నం కట్టుడుతో ఆనాడు భవన నిర్మాణం జరిగిందని అత్యాధునిక సౌకర్యాలతో నేటి వాతావరణానికి అనువుగా మార్పులు చేసే లక్ష్యంగా పూర్వ విద్యార్థుల వితరణతో అడుగులు వేస్తున్నట్లు డాక్టర్ ఎన్ టి వెంకటేశ్వరరావు, లయన్ జె రంగారెడ్డి హై స్కూల్ నేటి ప్రధానోపాధ్యాయులు నాటి పూర్వ విద్యార్థిని అయిన రంగా శోభారాణి లలితా రామకృష్ణ తదితరులు మీడియాకు చెప్పాను. 1981- 1982 పదవ తరగతి విద్యార్థులు రెండు లక్షల 11600 రూపాయలు కోట మధుసూదన రావు, ఏకె రావు, డొక్కు సురేష్ బాబు, నాగు బండి రవి చంద్ , బట్టు రామకృష్ణ, జాలిపర్తి అప్పారావు, నాటి పూర్వ విద్యార్థి నేటి సీనియర్ లయన్ జాన్ బాబు, తన్నీరు రామారావు, తదితరులు సహృదయంతో ముందడుగు వేసి తమ వంతు బాధ్యతగా మనబడి మన దేవాలయం అన్న చందంగా తోటి తరగతి విద్యార్థుల సహాయ సహకారాలతో అందించారన్నారు.

## దసరా ఉత్సవ కమిటీ సభ్యుడుగా సీనియర్ జర్నలిస్టు అట్లూరి



**గన్నవరం,సెప్టెంబరు 22 (వార్తాప్రభ) :** విజయవాడ కనకదుర్గ గుడి దసరా ఉత్సవాల సేవా కమిటీ సభ్యులుగా సీనియర్ జర్నలిస్ట్ అట్లూరి రాజశేఖర్ నియమితులయ్యారు. దసరా ఉత్సవాల నిర్వహణకు ప్రత్యేక సేవ కమిటీని ప్రభుత్వం ఏర్పాటు చేస్తుంది. అదేవిధంగా ఉత్సవాలకు సేవా కమిటీని ప్రభుత్వం నియమించింది. ఈ ఏడాది ఉమ్మడి కృష్ణా జిల్లాలోని 96 మందితో ఉత్సవ కమిటీని ప్రభుత్వం ప్రకటించింది. ఈ కమిటీలో బాపులపాడు కు చెందిన సీనియర్ జర్నలిస్ట్ అట్లూరి రాజశేఖర్ ను సభ్యులుగా నియమించారు. గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అత్యంత సన్నిహితుడైన రాజశేఖర్ను ఈ కమిటీకి యార్లగడ్డ సిఫారసు చేశారు. ఉత్సవకమిటి లో తనను నియమించిన యార్లగడ్డకు ఈ సందర్భంగా రాజ శేఖర్ ధన్యవాదాలు తెలియజేశారు.

## పంచాయతీ పారిశుధ్య కార్మికుడు కొండలకు నివాళులర్పించిన ఎమ్మెల్యే



**పెనుగంచిప్రోలు,సెప్టెంబరు 22 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు గ్రామ పంచాయతీ లో పారిశుధ్య కార్మికుడుగా పనిచేస్తున్న పంద్రకోల కొండలు గత ఐదు రోజులు క్రితం మృతి చెందారు. విషయం తెలుసు కున్న ఎమ్మెల్యే అసెంబ్లీ సమావేశాలు జరుగుతుండటంతో రాలేక పోయారు. ఆదివారం కొండలు గృహానికి వెళ్లి ఆయన కుమారుడు పంద్ర కోల రాజేష్,సోదరులు పంద్ర కోల రాంబాబు, శ్రీనివాసరావు లను కలుసు కొని జరిగిన సంఘటన తెలుసుకుని కొండలకు నివాళు లర్పించారు. వారి కుటుంబానికి సంతాపం తెలిపి వారి కుటుంబానికి ఆర్థికంగా 10వేల రూపాయలు అందజే శారు. ఈ కార్యక్రమంలో పెనుగంచిప్రోలు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చింతల. వెంకట సీతారామయ్య, మాజీ సర్పంచ్ జిల్లేపల్లి, సుదీర్ బాబు, ప్రెస్ క్లబ్ కన్వీనర్ బోళ్ల. రవికుమార్, టీడీపీ గ్రామ మాజీ అధ్యక్షులు నల్లపు నేని. కొండ లగడపాటి. ప్రవీణ్,మంచు. రమేష్ బాబు, టీడీపీ గ్రామ అధ్యక్షులు కొత్త పల్లి. సతీష్ కుమార్. మాదినేని, వెంకట్రావ్, శివా. సొసైటీ డైరెక్టర్, కనపర్తి. శ్రీనివాసరరావు, ముళ్లగిరి, రాంబాబు, బుద్దా. రమణ.. పారిశుధ్య కార్మికులు, చప్పిడి. శ్రీను, ముచ్చు. వీర రాఘవ లు, తమ్మల. నాగేశ్వరరావు,గుజర్ల పూడి. గోపి. దుంపల. గోపాలరావు, తుమ్మల సుభారావు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వేనూతల కాటమరాజు, గంగాభవాని దేవస్థానం అభివృద్దే ధ్యేయంగా ముందుకు...

-చైర్మన్ గుమ్మా గంగరాజు యాదవ్, దేవస్థాన అభివృద్ధి కమిటీ ముఖ్య బాధ్యులు పిన్నిక లక్ష్మి ప్రసాద్ యాదవ్ ల వెల్లడి.



**మార్కాపురం,సెప్టెంబరు 22 (వార్తాప్రభ) :** మార్కాపురం బీసీ భవన్ లో ఆదివారం జరిగినటువంటి శ్రీ వేనూతుల కాటంరాజు గంగాభవాని దేవస్థానం కమిటీ ముఖ్యుల సమావేశం లో చైర్మన్ గుమ్మా గంగరాజు యాదవ్.., ఆలయ ముఖ్య బాధ్యులు పిన్నిగల లక్ష్మి ప్రసాద్ యాదవ్ లు మాట్లాడుతూ ఆలయ పురోభివృద్ధి కోసం రెండు తెలుగు రాష్ట్రాల్లోని వివిధ ప్రాంతాల కాటంరాజు గంగాభవాని దేవతల భక్తుల సహకారంతో మరియు వివిధ రాష్ట్రాల నుంచి వస్తున్నటువంటి భక్తుల సహకారాన్ని కూడా తీసుకొని కోట్లాది రూపాయల వ్యయంతో దేవాదాయ ధర్మాదాయ శాఖ వారి సహకారంతో పెద్ద స్థాయిలో ఆలయం నిర్మాణం చేయాలని నిర్ణయించినట్లు గుమ్మా గంగరాజు తెలియజేశారు. ఆలయ పరిసర ప్రాంతాల్లో ఇంటర్నెట్ సౌకర్యం లేని కారణంగా సోలార్ సిస్టం ద్వారా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, అదేవిధంగా ఏపీ ఫైబర్ నెట్ ద్వారా సెల్ ఫోన్ సిగ్నల్స్ ను కూడా వచ్చేలా ప్రయత్నం చేస్తున్నట్లు ఆయన తెలియజేశారు.ప్రతి ఆదివారం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4:00 వరకు కమిటీలో ఉన్నటువంటి బాధ్యులందరూ శ్రీ కాటమరాజు ఆలయం వద్దకు వెళ్లి అక్కడ జరుగుతున్నటువంటి కార్యక్రమాలను పర్యవేక్షిస్తూ భక్తుల సౌకర్యార్థం చేయవలసినటువంటి ఏర్పాటు చేయాలని కోరారు. ఆలయానికి ఒక మేనేజర్ ను,ఇద్దరు వాచ్ మెన్ లను ఏర్పాటు చేసుకొని ఆలయ పరిసరాల్లో భద్రత ఏర్పాట్లు చేయాలని వస్తున్నటువంటి ,భక్తులలో ఆలయ అభివృద్ధికి సహకరించే వారి దగ్గర నుండి చందాలు స్వీకరించాలని నేటి సమావేశంలో తీర్మానించడం అయినది. ఆలయం వద్ద ఆఫీసు ఏర్పాటుకు తగిన చర్యలు తీసుకోవాలని తీర్మానించడం అయినది.అదే విధంగా పెద్దారవీడు సబ్ ఇన్స్పెక్టర్ వారి తో మాట్లాడి ప్రతి ఆదివారం ఉదయం నుండి సాయంత్రం వరకు ఒక పోలీసు కానిస్టేబుల్, ఒక హోంగార్డును ఏర్పాటు చేయడం ద్వారా ఆలయం వద్ద ఉన్నటువంటి మొక్కులు తీర్చుకునే ప్రాంతంలో హిందూ మత సాంప్రదాయం ప్రకారం గా జరుపుటకు చర్యలు తీసుకోవాల్సిందిగా కోరడమైనది. ఆలయం వద్ద మొక్కులు తీర్చుకునే భక్తులు హిందూ సాంప్రదాయానికి భిన్నంగా కొందరు వ్యక్తులు వ్యవహరిస్తూ, ఇతర మతస్తుల యొక్క ఆచార వ్యవహారాలను అవలంబిస్తున్న విషయాన్ని కూడా పెద్దారవీడు ఎస్ఐ దృష్టికి తీసుకుని వెళ్లి రిపోర్ట్ చేయడం జరిగినదని గంగరాజు యాదవ్ కమిటీ సభ్యులకు తెలియజేశారు. ఈ విషయమై వేలాదిగా వస్తున్నటువంటి భక్తుల్లో తీవ్రమైనటువంటి వ్యతిరేకత ఉందని హిందూమత సాంప్రదాయం ప్రకారంగా జరగవలసినటువంటి ఆలయాల వద్ద పరమతస్తుల యొక్క ప్రమేయం చాలా ఇబ్బందికరంగా ఉందని కూడా ఎస్సై కి తెలియజేయడం జరిగిందన్నారు. అందుకు సంబంధించి స్పందించినటువంటి పెద్దారవీడు సబ్ఇన్స్పెక్టర్ ప్రతి వారము తమ సిబ్బంది అక్కడ తగిన విధంగా బందోబస్తు నిర్వహిస్తుందని హామీ ఇచ్చారని భక్తులు ఎవరు కూడా కాటంరాజు గంగమ్మ దేవతలకు చెల్లించే మొక్కులు విషయంలో ఎటువంటి పరిస్థితులు కూడా హిందూ మత సంబంధమైనటువంటి ఆచార వ్యవహారాలను పాటించాలని ఇతరత్రా చర్యలు చేపట్టినచో కమిటీ వారు పోలీసు వారి సహకారంతో తగువిధంగా వారిపై చర్యలు తీసుకునే అవకాశం ఉందని కూడా ఉంటుందన్నారు. ఆలయ పరిసర ప్రాంతాల్లో పరమతస్తులు చేస్తున్నటువంటి వివిధ హిందూ మత సాంప్రదాయ వ్యతిరేక కార్యకలాపాలను ఇకముందు చేయడానికి వీలు లేదని వారిని తీసుకుని వచ్చేటువంటి మొక్కులు తీర్చుకునే వారు ఈ విషయంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఆలయం యొక్క పవిత్రతను కాపాడవలసినదిగా ఆయన కోరారు. నేటి ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి బుర్రి చిన్న వెంకటేశ్వర్లు, రియల్ ఎస్టేట్ యాదవ్, కోశాధికారి గోసు వెంకట సుబ్బారావు యాదవ్, ఉపాధ్యక్షులు మెట్ల చెంచయ్య యాదవ్ , పిన్నిక చక్రపాణి యాదవ్,సహాయ కార్యదర్శి బోరి గొర్ల గాలయ్య యాదవ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ నాగం వెంకటేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# జీతాలు పెంచమంటే...ప్రభుత్వం పని గంటలు పెంచటం దుర్మార్గం-సిఐటియు సుధాకర్

● పని గంటలు పెంచుతూ అసెంబ్లీలో చేసిన చట్టాలను ఉపసంహరించుకోవాలి

● మైలవరం పట్టణంలోని ప్రధాన కూడలిలో కార్మికులు నిరసన




**మైలవరం,సెప్టెంబరు 22 (వార్తాప్రభ) :** పెరిగిన నిత్యవసరాల ధరలకు అనుగుణంగా జీతాలు పెంచాలని కార్మికుల అడుగుతుంటే జీతాలు పెంచకపోగా కూటమి ప్రభుత్వం పని గంటలు పెంచటం దుర్మార్గం అని సిఐటియు మైలవరం మండల కార్యదర్శి సిహెచ్ సుధాకర్ అన్నారు.రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం పని గంటల పెంపుకు వ్యతిరేకంగా సిఐటియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మైలవరం పట్టణంలోని సిఐటియు కార్యాలయం నుంచి గ్రామ పంచాయతీ కార్యాలయం వరకు వివిధ రంగాల కార్మికులు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ప్రధాన కూడలిలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా కార్యదర్శి సిహెచ్ సుధాకర్ మాట్లాడుతూ కార్మిక వర్గాన్ని కట్టు బానిసలుగా మార్చే లేబర్ కోడ్స్ లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం 19వ తేదీన అసెంబ్లీలో రోజుకు 8 గంటల పని 12 గంటల వరకు చేయించుకోవచ్చుని పని గంటలు పెంచుతూ చేసిన చట్ట సవరణలను తక్షణమే ఉపసంహరించుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రోజుకు 8 గంటల పని విధానం స్థానంలో 8 గంటల నుంచి 12 గంటల వరకు స్ప్రెడ్ హవర్ (spred hours) పేరుతో పని చేయించుకోవచ్చని, వారానికి 48 గంటల పని దినమని మరో పక్కన కార్మికుల శ్రమను దోపిడీ చేసే విధంగా పని గంటల ను పెంచుతూ తీసుకున్న నిర్ణయాలను ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలన్నారు.ఇప్పటికే పని భారం , చాలి చాలని జీతాలతో కార్మికులు బాధపడుతున్నారని, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచలేదన్నారు.ఈ రాష్ట్రంలో 64 కనీస వేతన జీవోలు ఇప్పటికీ 15 సంవత్సరాలుగా సవరించబడలేదని ప్రభుత్వాలు మారుతున్నా కార్మికుల వేతనాలు పెంచడానికి ప్రభుత్వాలు చర్యలు తీసుకోకుండా కార్మికుల పని గంటల పెంచి యజమానులకు కార్మికులను బానిసలుగా మార్చాలని చంద్రబాబు కూటమి ప్రభుత్వం అసెంబ్లీలో చట్టం చేయడం బాధాకరం అన్నారు.ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్,స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ పేరుతో కార్పొరేట్ల సేవలో చంద్రబాబు ప్రభుత్వం తరిస్తుందని అన్నారు.ఈ రాష్ట్రంలో కోటిన్నర లక్షల మంది కార్మికుల జీవితాలు మెరుగు చేయకుండా యాజమాన్యాల లాభాల కోసం ప్రభుత్వం చట్టాలు చేస్తుందని విమర్శించారు. అసెంబ్లీలో చేసిన చట్టాలను వెనక్కి తీసుకోకపోతే రాబోయే కాలంలో పెద్ద ఎత్తున పోరాటానికి సన్నద్ధం అవుతామని సుధాకర్ హెచ్చరించారు.ఈ నిరసన కార్యక్రమం లో ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు పి.జ్యోతి, అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ ప్రాజెక్ట్ అధ్యక్షులు ఆర్.ఆర్.వి పుష్పకుమారి , ప్రాజెక్టు ప్రధాన కార్యదర్శి సిహెచ్ శారద, కోశాధికారి కె.స్వరోజిని, ఉష, పద్మ, ఆశ వర్కర్స్ యూనియన్ నాయకులు కె.రమణ, యువజన సంఘం కార్యకర్తలు అనిల్, శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రారంభం అయిన దసరా శరన్నవరాత్రి మహొత్సవాలు



**పెనుగంచిప్రోలు,సెప్టెంబరు 22 (వార్తాప్రభ) :** శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానం నందు సోమవారం నుండి దసరా శరన్నవరాత్రి మహొత్సవములు ప్రారంభమైనాయి. ఉదయం 9 గంటలకు, సాయంత్రం ఐదు గంటల 30 నిమిషాలకు మరియు ఉదయం సమయంలో సూర్య నమస్కారాలు నిర్వహించబడును. కావున ఆసక్తి కల భక్తులు ఎవరైనా ఉంటే పై కార్యక్రమంలో పాల్గొనవలసిందిగా ఆలయ అధికారులు కోరడమైనది.

## బలరాంపురంలో దుర్గామాత బోనాల సందడి



**రౌతులపూడి,సెప్టెంబరు 22 (వార్తాప్రభ) :** మండలంలో ఎప్పటిలాగే నవరాత్రుల సందడితో భక్తులు కోలాహాలంగా తమ తమ కోర్కెలు తీర్చుకొనుట కొరకే ఈరోజు నుండి తొమ్మిది రోజులు దుర్గామాత దేవత అక్టోబర్ రెండో తేదీ వరకు సాగనున్న ఈ బోనాల పండుగకు భవాని మాలలతో సందడి చేస్తున్న ఈ నవ పండగలకు ఆయా గ్రామాలలో భక్తులు కోలాహలంగా వివిధ పూజ కార్యక్రమాలను ప్రారంభిస్తున్నారు అదేవిధంగా బలరాంపురం గ్రామంలో మానివెళ వెంకట రమణ ఆధ్వర్యంలో కమిటీ ఫఆ గ్రామ భవాని భక్తులు బోనాల ఊరేగింపు వెళ్లి అమ్మవారికి కానుకలు సమర్పించి మొక్కలు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

## దసరా నవరాత్రులలో “బతుకమ్మ పండుగ ఆటలు”



**పెనుగంచిప్రోలు,సెప్టెంబరు 22 (వార్తాప్రభ) :** దసరా నవరాత్రులు 21/9/25 వ తేదీ నుంచి ప్రారంభం అయి 01/10/25 తో ముగుస్తాయి. దసరా నవరాత్రుల లో “ బతుకమ్మ పండుగ ఆటలు కూడ ఉంటాయి కాబట్టి, అందరూ ఆనందంగా, ఉత్సాహంగా పాల్గొనగలరని బతుకమ్మ కమిటీ శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయం పెనుగంచిప్రోలు వారు ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు...

## యువ వైద్యురాలు రీనా మృతి తీరని లోటు...



**కృత్తివెన్ను,సెప్టెంబరు 22 (వార్తాప్రభ) :** చినగొల్లపాలెం గ్రామం వైద్య విద్యార్థి తెలగంశెట్టి రీనా నాగదుర్గ అకాల మృతి తీరని లోటని రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కొప్పినీడి సూర్య ప్రకాష్ అన్నారు. ఎన్ ఆర్ ఐ వైద్య కళాశాల మంగళగిరి లో ఎం బి బి ఎస్ నాల్గవ సంవత్సరం చదువుతూ యూనివర్సిటీ మొదటి ర్యాంక్ విద్యార్థి,అత్యంత ప్రతిభాశాలి,కేన్సర్ బారినపడి అకాల మరణం చెందడం యావత్ గ్రామస్థులను,బంధువులను దిగ్భ్రాంతి కి గురిచేసిందని,పేదలకు ఉచిత వైద్యం అందించాలనే ధ్యేయం తో వైద్య విద్యను అభ్యసిస్తున్న రీనా కు ఆయన చినగొల్లపాలెం ఆమె స్వగృహానికి వెళ్లి సంతాపం తెలియజేశారు.రీనా తల్లి తండ్రులైన రాంబాబు దంపతులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్త పరచారు.ఆయన తో పాటు కరీంశెట్టి చిన్నారి, కొప్పినీడి తాతాజీ నాయక్,తెలగంశెట్టి రాజబాబు, బోనం నాని మొదలగు వారు సంతాపం తెలిపిన వారిలో ఉన్నారు....

